WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, సెప్టెంబర్ 29, 2024 | సంపుటి - 21 | సంచిక 12 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## పేదలకు న్యాయం దక్కేలా చూడండి

- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

2లో..

**హైదరాబాద్,సెప్టెంబర్28(నినాదం):**

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## అటవీ ఉద్యోగులకు ఆయుధాలు



### దాడులు జరిగినప్పుడల్లా ఇదే ప్రస్తావన

ములుగు జిల్లా సంఘటనతో మరోసారి తెరపైకి

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటమన్న మంత్రి సురేఖ

**ఆగని నరికివేత.. అడ్డుకుంటే దాడులు**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోడు పేరిట అడవుల్లో చెట్ల నరికివేత కొనసాగుతోంది. చెట్ల నరికివేతను అడ్డుకునే క్రమంలో అటవీశాఖ ఉద్యోగులపై ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాల్లో దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పదుల సంఖ్యలో సంఘటనలు చోటు చేసుకున్నాయి.



**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):**

అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇచ్చే విషయం మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి కొండా సురేఖ వరంగల్ లో గురువారం వెల్లడించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామరువాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర లపై కొందరు వ్యక్తులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అటవీ ఉద్యోగులకు ఆయుధాల అంశం మరోసారి ప్రస్తావనకు వచ్చింది. చాలాకాలంగా ఆయుధాలు ఇవ్వాలని ప్రతిపాదన ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎటు తేల్చులేకపోతోంది. 2013లో స్మగ్లర్ల చేతిలో కొందరు అటవీశాఖ సిబ్బంది మృతి చెందిన నేపథ్యంలో ఆయుధాల కోసం అటవీశాఖ ఉన్నతాధికారులు ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 2లో..

## పేట గురుకులం సమస్యలతో సతమతం

### అటెండర్ల అరాచకం.. వారి మాటే శాసనం!

విద్యార్థుల ఆరోగ్యానికి భద్రత కరువు

- ఉప్పునీటితో దాహం తీర్చుకుంటున్న పిల్లలు
- మనోవేదనకు గురవుతున్న తల్లిదండ్రులు..
- సక్రమంగా క్లాసులూ జరగని వైనం
- పట్టంచుకోని ఉపాధ్యాయులు
- ఎమ్మెల్యే, కలెక్టర్, చైర్ పర్సన్, వైద్యాధికారి అందరూ మహిళలే.. అయినా చర్యలు శూన్యం..









**నారాయణపేట ప్రతినిధి (నినాదం):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చిన్నారుల గోసవినే నాథులే లేరు, విద్యార్థులకు సరైన విద్య లేదు, సమయానికి భోజనం లేదు, తాగడానికి మంచినీరు లేవు, శుభ్రంగా లేని మరుగుదొడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బాలికల గురుకుల పాఠశాలలో అన్ని సమస్యలే. ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే మాకేం సంబంధం లేదు, మా దగ్గర నిధులు లేవు అని సాకు చెబుతున్నారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు పార్ట్ టైం వారే ఎక్కువగా ఉన్నారు, రెగ్యులర్ వారు తగిన విధంగా లేకపోవడంతో వారిదే ఇష్టారాజ్యం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఊరి చివరన గురుకుల పాఠశాల ఉండడంతో ఒక్క అధికారి కూడా ఇటువైపు రారు, తనిఖీ చేయరు అనే ధీమా వారిలో కనబడుతుంది. సమయపాలన లేని ఉపాధ్యాయులతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థినిలను ప్రశ్నిస్తే సరైన విద్యా లేదు, చదువు తలకి ఎక్కడం లేదు, మరుగుదొడ్లు శుభ్రం తరువాయి2లో..

## వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

- బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు
- మూడో విడత ప్రచారంలో ప్రధాని మోడీ



**జమ్ము,(నినాదం):** ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. . అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు.

4లో..

## తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్

రండి ..సమస్యలు చెప్పండని నేతల పిలుపు

క్యూ కట్టిన హైడ్రా బాధితులు.. సమస్యలు వింటున్న నేతలు

**హైదరాబాద్, నినాదం:**

అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు చెప్పుకోవాలని వచ్చిన ప్రజలను పట్టించుకోని బిఆర్ఎస్ ఇప్పుడు జనతా గ్యారేజ్ ప్రారంభించింది. సిఎంను కలవాల్సిన అవసర మేముందన్న పెద్దమనిషి ఇప్పుడు మేము ప్రజల సమస్యలు వింటామని ప్రకటించారు. వివిధ సమస్యలు చెప్పుకోవడానికి రండి అంటూ..తెలంగాణ భవన్ తలుపులు తెరిచారు.



2లో..

## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

- హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, నినాదం:**

చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు.



## వక్రబుద్ధిని వీడని పాక్ ప్రధాని


- ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ ప్రస్తావన
- 370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు
- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి భవిక మంగళానందన్

**న్యూఢిల్లీ, (నినాదం):**

భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు. ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని కౌంటర్ ఇచ్చారు.

## స్వర్ణాంధ్రకు సలహాలు ఇవ్వండి

- ఏపీ సిఎం చంద్రబాబు



**అమరావతి, నినాదం:**

స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను పంపవచ్చన్నారు. 2లో..



## అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

### రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన

- మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం
- కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధి
- రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం ఆమోదం

**హైదరాబాద్,సెప్టెంబర్28(నినాదం):**

ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తరువాయి2లో..

## హైడ్రా అంటే భద్రత..భరోసా

### హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం

- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

2లో..



**హైదరాబాద్,సెప్టెంబర్28(నినాదం):**

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దాన కిశోర్‌తో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.





# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బి‌ఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి. ఆనంద ఉత్సాహలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్రకు సలహాలు ఇవ్వండి

ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ`సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

## హైడ్రా అంటే భద్రత..భరోసా

కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు.

## అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు..



ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడిరచారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెక్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు



**మొదటిపేజీ తరువాయి**

డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజ నర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధి**

నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల ఆరు జంక్షన్ల అభివృద్ధి నమూనా వీడియోలను జీహెచ్‌ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్‌ఎంసీ అభివృద్ధి చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.

# పేట గురుకులం సమస్యలతో సతమతం..









**మొదటిపేజీ తరువాయి**

చేయకుండా నీళ్లు పోసి వదిలేస్తున్నారు, స్నానానికి కూడా సరిగ్గా నీళ్లు లేవని, ఉన్న ఒక్క బోరు ఎప్పుడో ఒకసారి వేసి అవే నీళ్లు వాడుకోవాలని, పేరుకే మంచినీటి ఫిల్టర్లు అవి ఎప్పుడో పనిచేయడం ఆపేశాయి, ఉప్పు నీరు తాగుతూ తలనొప్పి జలుబుతో ఇబ్బంది పడుతున్నామని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇటీవల బోధన విషయంలో ఈ ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని చెబుతూ వస్తున్న అధికారులు శ్రద్ధ వహించడం లేదు.

**కొందరు విద్యార్థులు స్వచ్ఛందంగా**

ముందుకు వచ్చి మాకు నాణ్యతతో కూడిన భోజనం పెట్టడం లేదు, మంచినీళ్లు అసలే ఇవ్వరు, టాయిలెట్ కి కూడా పోనీకుండా కూర్చోబెడతారు, కడుపు నొప్పి అవుతుందని చెప్పినా వినరు, మీ అమ్మానాన్నలకు మాపై కంప్లైంట్ చేసినప్పుడు తెలీదా అని వెటకారంగా మాట్లాడి తిడతారని అన్నారు. మాపై ఎందుకు కంప్లైంట్ ఇచ్చారు, అనుభవించండని టార్చర్ చేస్తారని ఆవేదనను పంచుకున్నారు. ఎలాగూ బీదవాళ్ళం కాబట్టి అమ్మ నాన్నలకు చెప్పలేక ఇక్కడే ఉండడానికి అలవాటు చేసుకున్నామని మరొక విద్యార్థిని రోదిస్తూ తెలిపారు. ఇంకొక విద్యార్థి ఒక్క క్లాస్ కూడా సరిగ్గా చెప్పడం లేదు, ఒక సబ్జెక్టు కూడా అర్థం కావడం లేదు, పేరెంట్స్ వచ్చే రోజు మాత్రమే అన్ని క్లీన్ చేసి శుభ్రంగా పెడతారు. ఉపాధ్యాయులు వస్తారు వాళ్లలో వాళ్లు మాట్లాడుకుంటూ కాలక్షేపం చేస్తారు, క్లాస్ ముగిసే సమయానికి వచ్చి హోం వర్క్ మాత్రం ఇస్తారు. ఇలా అయితే మేము ఎలా పాస్ అవుతాం, పురుగుల అన్నం తినాలి, నీళ్ల సాంబార్, పప్పు ఉడకనే ఉడకదు అయినా తినాలి ఇక్కడ అటెండర్లదే రాజ్యం, వారు ఎలా తిడితే అలా పడాలి లేకపోతే కొడతారు భయంతో మేము ఎవరికీ చెప్పము దయచేసి..

**నారాయణపేట ఎమ్మెల్యే, కలెక్టర్..**

చొరవ చూపి మాపై దయవుంచి ఇక్కడ ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఇప్పుడున్న అటెండర్ లను తీసివేసి మంచి వారిని నియమించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ ను ఈ విషయంపై వివరణ కోరితే నేను ఇక్కడ ఇన్చార్జి మాత్రమే, నాకు ఇక్కడ పనులు చేయడానికి చెక్ పవర్ లేదు, జోనల్ మేడం ను అడిగి సమస్యను పరిష్కరించుకోండి నాకు సంబంధం లేదు, మేము విద్యను మాత్రమే అందిస్తామని అన్నారు. అటెండర్లు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించగా ఆ విషయం పిల్లలు చెప్పాలి, మీరు కాదని బదులిచ్చారు. విద్యార్థులను ఎలా చూసుకోవాలో మాకు తెలుసు మీరేం చెప్పకండి భోజనం కూడా బాగానే పెడుతున్నాం ఇక నేనేం మాట్లాడను అంటూ మొహం చాటేశారు ప్రిన్సిపల్. పాఠశాలలో తుప్పు పట్టిన మంచినీటి ఫిల్టర్లు, ఉప్పు పేర్కొన్న బోరు, పురుగులతో ఉన్న ట్యాంక్, శుభ్రంగా లేని వంటగది, వంట పాత్రలు ఇవన్నీ దర్శనమిచ్చాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో పిల్లలను చూడడానికి వచ్చిన తల్లిదండ్రులతో పిల్లలు ఆవేదన వెలిబుచ్చారు. పిల్లలకు తల్లిదండ్రులు ఏదైనా కొనిచ్చి వెళ్దామంటే కూడా గేటు దగ్గరకు విద్యార్థులను అటెండర్లు రానివ్వడం లేదు. ఇష్టరాజ్యంగా అటెండర్లు పెత్తనం చెలాయిస్తున్నారు. పిల్లలను సైగలతో భయపెడుతూ, చూపులతో వార్నింగ్ ఇస్తూ, అటెండర్ల వాయిస్ వింటేనే చాలు భయానికి లోనవుతున్నారు విద్యార్థులు.

**అటెండర్లు ఇంత టార్చర్ చేస్తున్న**

ఉపాధ్యాయులు మాత్రం అటెండర్లకే వత్తాసు పలుకుతున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థుల పేరెంట్స్ అటెండర్లను పిలవండి ఎందుకు పిల్లల్ని భయపెడుతున్నారని అడుగుతామని అంటే ఉపాధ్యాయులు వారిని బాత్రూంలో దాచి పెట్టి ఈరోజు అటెండర్లు రాలేదని సాకు చెప్పారు. అటెండర్లపై ఉపాధ్యాయులకు ఇంత ప్రేమ ఎందుకో అర్థం కావడం లేదని మొరపెట్టుకున్నారు పేరెంట్స్. సక్రమంగా ఉపాధ్యాయులు క్లాస్ రూమ్ లో ఉండకుండా సెల్ ఫోన్లలో కాలక్షేపం చేస్తున్నారు కాబట్టి ఆ బాధ్యత అటెండర్లు నిర్వర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఇది గురుకుల పాఠశాలనా లేక జైల అని విద్యార్థుల తల్లిదండ్రులు మనోవేదనకు గురయ్యారు. పిల్లల బాధలు చూడలేక తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమస్యను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య వాగ్వాదం జరిగిన సమస్య మాత్రం తీరనే లేదు. విద్యార్థి సంఘాలతో పాటు పిల్లల పేరెంట్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కు సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం ఇచ్చారు. తల్లిదండ్రులు వెళ్లిన తర్వాత పేరెంట్స్ తో చెప్తారా అని పిల్లలను అటెండర్లు, ఉపాధ్యాయులు వేధిస్తున్నారని విద్యార్థులు ఆవేదన చెందారు. జిల్లాలో మహిళ ఎమ్మెల్యే, మహిళ కలెక్టర్, మహిళ చైర్ పర్సన్, మహిళ వైద్యాధికారి ఇంతమంది మహిళలు ఉన్నా జిల్లా కేంద్రంలో బాలికల ఉన్న గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడుకున్న ఆహారంతో పాటు మంచి విద్యను అందించాలని వేడుకుంటున్నారు.

# తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్

**మొదటిపేజీ తరువాయి**

హైడ్రా చర్యలతో తల్లడిల్లుతున్న ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫీస్‌కు క్యూ కడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది. ప్రజా సమస్యలు వినేందుకు మాజీ మంత్రులు, బీఆర్ఎస్‌లో కీలక నేతలంతా ఆఫీస్‌లోనే తిష్ట వేశారు. బాధితులు చెబుతున్న సమస్యలను వింటున్నారు. వాటిని నోట్ చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఇలాంటి ప్రయత్నం చేసివుంటే ప్రజలు బాగు పడేవారు. వారు ఆశీర్వదించేవారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు జనం గుర్తుకు వచ్చారు. అధికారంలో ఉండగా అక్రమ కట్టడాలపై కెసిఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమాలను తొలగించాల్సిందేనని అన్నారు. మీడియా సహకరించాలన్నారు. అధికారం పోవడంతో ఇప్పుడు వారి స్టాండ్ రివర్స్ అయ్యింది. హైడ్రా కూల్చివేతలపై కెటిఆర్ మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇళ్లను కూల్చేస్తున్న ప్రభుత్వం పెద్దలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలా హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వివిధ మార్గాల్లో వారంతా బీఆర్ఎస్‌కు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడిరచారు. న్యాయ సహాయం కూడా చేస్తామని అన్నారు. సోషల్ మీడియా, ఫోన్, మెయిలస్‌తోపాటు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పక్కా అనుమతులతోనే కట్టించుకున్న భవనాలను ఎలా కూలుస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ భవన్ గేట్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వాళ్లు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని పిలుపునిచ్చారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల పిలుపుతో హైడ్రా బాధితులంతా తెలంగాణ భవన్‌కు క్యూ కట్టారు.

# అటవీ ఉద్యోగులకు ఆయుధాలు

**మొదటిపేజీ తరువాయి**

కానీ కార్యరూపం దాల్చలేదు. 2019లో కాగజ్ నగర్ ప్రాంతంలో అటవీశాఖ ఉద్యోగులపై జరిగిన దాడి రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించింది. అప్పుడు కూడా ఆయుధాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరిగింది. తీరా అటవీ సిబ్బందికి పోలీస్ రక్షణ కల్పిస్తామని అప్పట్లో హోం మంత్రి మహమూద్ అలీ ప్రకటించారు. 2022 నవంబర్లో ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అటవీ శాఖ ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయుధాలు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరారు.

అటవీ శాఖ ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడల్లా ఆయుధాల అంశం తెరపైకి రావడం తర్వాత మరుగున పడిపోవడం షరా మామూలయింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో అటవీశాఖ ఉద్యోగులకు అక్కడి ప్రభుత్వం ఆయధాలిచ్చింది. ప్రధానంగా ఎర్రచందనం స్మగ్లర్ల దాడులు నియంత్రించడానికి ఏపీ ప్రభుత్వం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్థాయి అధికారులకు రివాల్వర్లు, మిగతా సిబ్బందికి 12బోర్ తుపాకులు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇచ్చే విషయంపై దృష్టి సారించాల్సి ఉంది.

**నక్సలైట్ల భయంతో ఆయుధాలు వెనక్కి**

1982 ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అటవీ శాఖ అధికారులకు ఆయుధాలుండేవి. తర్వా నక్సలైట్లు అటవీ సిబ్బంది ఆయుధాలను పలుచోట్ల ఎత్తుకెళ్లిపోయిన క్రమంలో వెనక్కి తీసుకున్నారు. తర్వాత మళ్లీ ఆయుధాలు ఇవ్వాలని అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని కోరినా నక్సలైట్ల ప్రాబల్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సాహసం చేయలేకపోయింది. అయితే ఇప్పుడు నక్సలైట్ల ప్రాబల్యం బాగా తగ్గిపోయింది. కనీసం ఇప్పుడైనా సానుకూల నిర్ణయం తీసుకుంటారా అన్నది చర్చనీయాంశమైంది.

**2019 జూన్ లో**

కాగజ్ నగర్ ఎఫ్ఆర్ఓ అనిత పై అప్పటి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణారావు, ఆయన అనుచరులు దాడి చేశారు. 2021 అక్టోబర్లో జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం పందిపంపుల గ్రామంలో అటవీభూముల్లో సాగును అడ్డుకునే క్రమంలో అటవీ అధికారులపై పోడు రైతులు కారంపొడి చల్లి, పెట్రోల్ పోశారు. మహిళా ఎఫ్ఆర్వోతో పాటు ఇద్దరు అధికారులు గాయపడ్డారు. 2022 సెప్టెంబర్లో జయశంకర్ జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో పోడుభూముల్లో ట్రాక్టర్లతో దున్నుతుండగా.. అటవీ అధికా రులు వెళ్లి ఆపేందుకు ప్రయత్నించగా దాడికి పాల్పడ్డారు. ఇద్దరు అధికారులు గాయపడ్డారు.2022 సెప్టెంబర్లో జయశంకర్ జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో పోడుభూముల్లో ట్రాక్టర్లతో దున్నుతుండగా.. అటవీ అధికా రులు వెళ్లి ఆపేందుకు ప్రయత్నించగా దాడికి పాల్పడ్డారు. ఇద్దరు అధికారులు గాయపడ్డారు.

**2022 నవంబర్లో..**

కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావును గుత్తి కోయలు హత్య చేశారు. 2022 నవంబర్ 9న ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఐలా పురం గ్రామంలో పోడు జరుగుతుందని తెలిసి వెళ్లిన సెక్షన్, బీట్ అధి కారులపై వేట కుక్కలతో దాడి చేయించారు.

**2023 ఆగస్టులో..**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాణిక్యారం సమీపంలో బీఆర్ఎస్ నాయకులు తాళ్ల గూడెం శిక్షణ అధికారి రమేష్ తో పాటు సిబ్బందిపై దాడి చేశారు. 2024 జూన్లో నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ ప్రాంతంలోనూ అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేశారు. తాజాగా ములుగు జిల్లాలో ఇద్దరు అటవీశాఖ అధికారులపై కొందరు దుండగులు హత్యాయత్నం చేశారు.

# కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా

**ఈఎన్సీ వెంకటేశ్వర్లు తీరుపై పై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం**

హైదరాబాద్ :
మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా.. సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

**మొదటిపేజీ తరువాయి**



హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాలకల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# కాశ్మీర్‌పై పాక్ ప్రేలాపనలు

సంపాదకీయం

కాశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉగ్రవాదులు విజృంభిస్తూ..భారత్‌ను అల్లకల్లోలం చేయాలన్న లక్ష్యంతో బరితెగించి కాల్పులకు తెగబడుతున్నారు. పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తున్నా..అక్కడి ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. భారత్‌నుంచి విడివడ్డ మనతాను ముక్క పాక్ కుయుక్తులు ఆగడం లేదు. ఉగ్రవాదుల కంపెనీని పెట్టి మన విూదకు ఎగదోస్తూనే ఉంది. ఇది చాలదన్నట్లుగా ఐక్యరాజ్య సమితి వేదికగా పాక్ ప్రధాని షెహబాజ్ కాశ్మీర్‌పై ప్రేలాపనలు దారుణంగా ఉన్నాయి. ఇలాంటి వారిని మన ప్రజాస్వామ్య వాదులు అంటే ఇండియా కూటమి పార్టీల సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధ రిస్తామని వీరంతా కంకణం కట్టుకున్నారు.వీరికి మద్దతుగా పాక్ ప్రధాని ప్రేలుతున్నారు.దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. ప్రజలంతా జనజీవన స్రవంతిలో కిశారు. ఇప్పుడు అక్కడున్న సమస్యల్లా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం తప్ప మరోటి కాదు. దరిమిలా ఉగ్రవాద గ్రూపులు పెట్రేగుతు న్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం సాహసోపేత చర్యలకు పూనుకుంది. దీనిని సమర్థించాల్సిన రాకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయం కోసం కాశ్మీర్‌ను మళ్లీ భారత్ నుంచి వేరు చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. అదే 370 ఆర్టికల్ పునరుద్దరణ. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రధాని కూడా వీరు కోరుకున్నట్లుగానే ఐక్యరాజ్యసమితిలో మాట్లాడారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్‌లో లక్షలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ క్రమంలో కాశ్మీర్ సమస్యలను సవాల్‌గా తీసుకుని, కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహా లో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సైనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించడానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్ర మూకలను కత్తికోకండగా చీల్చి చెండాడాలి. భారత్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో, ప్రధానంగా పాక్‌లోనే కల్పించాలి. ఉగ్రమూక లను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి. మరోమారు కాశ్మీర్‌లో అడుగు పెట్టలేమన్న రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకాలను అరికట్టే క్రమంలో సైన్యం చేస్తున్న కృషి అభినందనీయం. వారు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. క్రమంగా పరిస్థితి గాడిలో పడేలా చేస్తున్నారు. ఇంతకాలం ఇస్లామిక్ తీవ్రవాద ముసుగులో ఉగగ్రవాదులు హిందూ పండిట్లు లక్ష్యంగా కాల్చివేతలకు తెగబడుతూ వచ్చారు. అందుకే కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను సీరియస్‌గా తీసుకోవాలి. అలాగే అక్కడి పండంట్లతో పాటు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ప్రేరేపిత్ ఉగ్రవాదులు మరింతగా పెట్రేగిపోతున్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులకు మద్దతు ఆపడం లేదు. శ్రీలంకలో తమిళ తీవ్ర వాదులను ఏరేసినట్లుగా అక్కడా ఏరి పారేయాలి. కాశ్మీర్ విషయంలో పాక్‌ను ఏకాకిని చేయడంతో పాటు అవసరమైతే ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై దాడులకు దిగాలి. ప్రధానంగా చొరబాట్లను అరికట్టడం, ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలకు దూరంగా ఉండడం పాక్ చేయలేక పోతోంది. అందుకే ప్రపంచంలో దాని పరువు పోయింది. ద్వైపాక్షిక చర్చలు పట్టాలపైకి ఎక్కి, సామరస్య పూర్వక సంబంధాలు ఏర్పడాలన్న భావనను పాక్ అలవర్చుకోవడం లేదు. అంతేగాకుండా తమ ఉగ్రవాద కార్యకలాపాలను కప్పి పుచ్చుకోవడానికి ఐక్యరాజ్య సమితి వేదికగా అప్పుడప్పుడూ మాటలు పేలుతోంది. ఇరు దేశాల ప్రజల శాంతి కోరుకుంటున్నా అక్కడి పాలకులు, ఉగగ్రవాదులకు ఇస్తున్న ఊతం కారణంగా ఏళ్లుగా నరమేథం సాగుతోంది. పాకిస్తాన్‌లో రాజకీయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా శాసించే సైన్యం, అక్కడి మత ఛాందసవాద శక్తులు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నంత కాలం కాశ్మీర్‌లో శాంతి నెలకొనదని గుర్తించాలి. గత అనుభవాల దృష్ట్యా సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ ఎప్పుడూ ప్రయత్ని స్తూనే ఉంటుంది. భారత్‌తో సత్సంబంధాలు నెలకొనడం పాకిస్తాన్ సైన్యానికి కానీ, అక్కడి మత ఛాందస శక్తులకు కానీ ఎంత మాత్రమూ ఇష్టముండదు. సైన్యం, మతఛాందసవాద గ్రూపుల అభిమతానికి విరుద్ధంగా అక్కడి పాలకులు స్వతంత్రంగా వ్యవహరిస్తారా..అన్నది ప్రశ్నార్థకమే. కాశ్మీర్‌పై వేర్పాటువాద గ్రూపులకు సాయాన్ని నిలిపివేయడంలో పాక్ పాలకులు తీరు మారడం లేదు. అందువల్ల మనమే వ్యూహం మార్చాలి. కాశ్మీర్ ప్రజల్లో భరోసా కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ఏమీ సాధించలేమని గుర్తించాలి. కాశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు జిహాదిస్టు గ్రూపులు పాకిస్తాన్ భూ భాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ను ఉపయోగించు కోకుండా భారత్ దాడులకు తెగించాలి. సరిహద్దుకిరువైపులా వున్న విచ్ఛిన్నకర గ్రూపు లను నిర్మూలించడంలో భారత్ ముందడుగు వేయాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థ పై ఇక యుద్ధం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ, ఒమర్ కుటుంబాలకు తోడు ఇండియా కూటమి సభ్యులు తూట్లు పొడుస్తున్నారు. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యానంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ తీవ్రవాదం వేళ్లూనుకుంది. ఉగ్రమూకలు తిష్టవేసి హిందువు లను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు. కాశ్మీర్ పండిట్లను ఊచకోత కోసి,మతం మార్చి నానాహింసలు పెట్టిన సంగతిని మరచిపోలేం. ఇన్ని ఘోరాలు జరిగినా ఏనాడు పట్టించుకోని ప్రభుత్వాలు అక్కడ రాజ్యం ఏలాయి. తమ జాగీర్‌గా వారు అధికారం సాగించారు. కశ్మీర్ సమస్య ఈనాటిది కాదని, ఎప్పటి నుంచో ఉందని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు తగిన చికిత్స చేయాల్సిందే.

# వక్రబుద్ధిని వీడని పాక్ ప్రధాని




**ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ ప్రస్తావన**

**370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు**

**గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి భవిక మంగళానందన్**

న్యూఢిల్లీ:

భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ ప్రధాని షెహబాజ్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తి, ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రపంచ వేదిక దురదృష్టవశాత్తూ అవాస్తవాలను వినాల్సి వచ్చింది. పాకిస్థాన్ ప్రధాని భారతదేశం గురించి ప్రస్తావించడంపై నేను మాట్లాడుతున్నాను. పాక్ సుదీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని పొరుగు దేశాలపై ఆయుధంగా ఉపయోస్తోందని అందరికీ తెలుసు. అలాంటి దేశం హింస గురించి మాట్లాడటం వంచనే అవుతుంది.ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే దేశం..ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతోంది. వాస్తవమేంటంటే.. ఆ దేశం మా భూభాగాన్ని కోరుకుంటోంది. జమ్ముూకశ్మీర్‌లో ఎన్నికలకు అవాంతరం కలిగించేందుకు నిరంతరం ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోంది. మిలిటరీ సాయంతో నడుస్తూ, ఉగ్రవాదం విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పాక్.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమా అని భవిక తీవ్రంగా స్పందించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో సాధారణ చర్చ సందర్భంగా ఊహించినట్లుగానే ప్రధాని షహబాజ్ షరీఫ్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటు ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం గమనార్హం. దాదాపు 20 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తమ దేశంలోని సమస్యలను వదిలేసిన షరీఫ్.. కేవలం కశ్మీర్ గురించే సుదీర్ఘంగా మాట్లాడారు. పాలస్తీనా ప్రజల మాదిరిగా నే జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛ, నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దును ప్రస్తావిస్తూ.. శాంతిస్థాపన కోసం 2019 ఆగస్టులో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా చేపట్టిన చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యపై శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరపాలన్నారు. ప్రపంచ వేదికలపై జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి భంగపాటుకు గురికావడం పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుమార్లు ఆయా ఫోరమ్‌లలో చర్చిస్తున్న అంశాలు, వాటి ప్రాముఖ్యతతో సంబంధం లేకుండా భారత్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న సందర్భాలు అనేకం. మరోవైపు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, విడదీయరాని భాగమంటూ భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వస్తోంది. కశ్మీర్ సమస్యను లేవనెత్తడం, భారత్‌పై విషం చిమ్మడం మానుకొని తమ దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని భారత్ చెబుతున్నా పాకిస్థాన్ వైఖరిలో మార్పు కనబడటం లేదు.

# సామాన్యులకు దడ పుట్టిస్తున్న గుండె జబ్బులు

**(సెప్టెంబర్ 29 ప్రపంచ హృదయ దినోత్సవం).**

**ప్రతీ ఏటా ప్రపంచ హృదయ దినోత్సవం ప్రతి నెల సెప్టెంబర్ చివరి ఆదివారం నిర్వహిస్తారు. హృదయ దినోత్సవం ను ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు వరల్డ్ హార్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తాయి. గుండెపోటు, గుండెజబ్బులను నివారించ డానికి 1946లో జెనీవాలో వరల్డ్ హార్ట్ ఫౌండేషన్ సంస్థ ఏర్పాటయ్యింది. 2000 సంవత్సరం నుండి ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ నెల ఆఖరి ఆదివారం నిర్వహించబడిన ప్రపంచ హృదయ దినోత్సవం 2011 సంవత్సరం నుండి సెప్టెంబర్ 29వ తేదీన నిర్వహించబడుతుంది.**




ఇటీవల కాలంలో ఏ నోట విన్నా గుండె పోటుతో మరణించి నట్లు నిత్యం పత్రికలలో వార్తలు వస్తున్నాయి. చిన్న తనం లోనే గుండె పోటు కి గురి అయి మరణించే వారి సంఖ్య అధికంగా వుంటుంది.పట్టుమని 20 యేళ్లు నిండనీ వారు కూడా మృత్యువు గుండె పోటు రూపం లో కబలిస్తో వుంది.నిత్యం వ్యాయామం,యోగ చేస్తూ,ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ,మితాఆహారం తీసుకుని,డిప్రెషన్ కి దూరం గా వున్న గుండె పోటు తప్పడం లేదని సర్వేలు వెల్లడిస్తున్నాయి.రాబోయే రోజులలో మన దేశం లో గుండె పోటు మరణాలు అధికంగా ఉంటాయి అని సాక్షాత్తు ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

గుండెజబ్బు అనేది నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద అనారోగ్య సమస్య. గతంలో కేవలం వృద్ధులకు మాత్రమే వచ్చే గుండెజబ్బులు నేడు యుక్తవయస్కుల్లో కూడా రావడం ఆందోళనకర పరిణామం. అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నప్పటికీ ఎక్కువ మంది మరణిస్తున్నది గుండె జబ్బుతోనే. ప్రపంచవ్యాప్తంగా సగటున సంవత్సరానికి ఒక కోటీ డెబ్బైఐదులక్షల మంది అంటే 39 శాతం మరణాలు సంభవిస్తున్నవి అని చెప్పవచ్చు. గుండె జబ్బులతోనే.
ఈసంఖ్యను 2030 వరకు 25 శాతం తగ్గించడం లక్ష్యంగా ప్రపంచ హృదయ సంస్థ కృషిచేస్తున్నది.
గుండెవ్యాధికి అనారోగ్య సమస్యలు, వైద్యపరమైన కారణాల కన్నా సామాజిక, మానసిక సమస్యలు ప్రధాన కారణం. ఒత్తిడికి లోనవడం, మానసిక పరంగా డిప్రెషన్ కు లోను కావడం, చిన్న సమస్యలను పెద్దగా తీసుకోవడం, ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, శాఖాహారం తగ్గించి మాంసాహారం ఎక్కువగా తినడం, ఉప్పు, కారం, మసాలాలు,నూనెలు అధికంగా తినడం, బాల్యం నుండే జంక్ ఫుడ్ కు అలవాటు పడటం వంటి కారణాల వల్ల నేడు గుండె జబ్బులు అధికంగా రావడానికి కారణం అవుతున్నాయనీ డాక్టర్స్ అంటూ వున్నారు.తలిదండ్రులు పిల్లల ఆటలు, వినోదానికీ సరిగా సమయం కేటాయించలేక , మొబైళ్ళు, కంప్యూటర్ వంటి డిజిటల్ ఉపకరణాలతో కాలక్షేపం చేయిస్తున్నారు. ఇక స్కూళ్లలో ఆటస్థలాలే లేకుండా, ఆటల్లేకుండా బాల్యంనుండి యవ్వనంలోకి అడుగిడుతూ యుక్తవయసుకొచ్చేసరికి శరీరం, కండరాలకు తగినంత శక్తి లేకపోవడంతో 20-25 ఏళ్లకే మధుమేహం, హైబీపీల బారిన పడుతున్నారు. వ్యాహ్యాళికీ, వాకింగ్‌కీ వసతుల్లేని పార్కులూ, ఆటస్థలం లేని స్కూళ్లు. ఆడించని పాఠశాలలు ఇవన్నీ అనారోగ్యానికి హేతువులు.

**'నేటి బాలలు రేపటి భావి భారత పౌరులకు' బదులుగా 'నేటి బాలలే రేపటి రోగులుగా' తయారవుతున్నారు.**
దానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.బాల్యం నుండే విద్యార్థులకు ఆహారము, వ్యాయామము,విలువలతో కూడిన విద్య, ఒత్తిడిలేని విద్యపై అవగాహనను ఏర్పరచాలి.
ఏ వయసు వారైనా వాకింగ్, యోగ, ప్రాణాయామము,ధ్యానము, వ్యాయామం చేయడం, మానసిక ఉల్లాసం కలిగించే సంగీతము, కళలు, పుస్తకాలు చదవడం వంటివి అలవర్చుకోవాలి. ఇవన్నీ సమస్యలో సమగ్ర భాగం. మన ఆరోగ్యానికి మంచి ఆహారమేమిటో మనందరికీ తెలుసు. సరదా, కాలక్షేపాలకోసం మనతొపాటు పిల్లలకు సైతం జంక్‌ఫుడ్ తినిపిస్తున్నాం. కూల్‌డ్రింక్‌లతో జరిగే నష్టం తెలిసీ ప్రసార మాధ్యమాలమోజులో తాగిస్తున్నాం. బాల్యంలోనే వికృత రుచులకు అల్వాటు అనేకంటే బానిసలై ప్రకృతి రుచులను మరచిపోతున్నారు. వయసుతో పాటే రోగాల తాకిడీ పెరుగుతున్నది. మాంసాహారాన్ని త్యజిస్తే గొప్ప వ్యత్యాసం తెలుస్తుంది. మాంసాహారులకంటే శాఖాహారులు తక్కువ బరువుతో ఉంటారు. శాఖాహారుల్లో గుండెవ్యాధుల ప్రమాదం 40% తక్కువగానుండటంవల్ల మరో ఏడేళ్ళపాటు ఆదనంగానూ, ఆరోగ్యంగానూ జీవిస్తారు.
వ్యాయామ అవసరమెంతో తెలుసు. వ్యక్తులతోపాటు వ్యవస్థాపరమైన మార్పులు అవసరం.
★యోగ, శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యత ఇవ్వాలి★
ఈమధ్య కాలాల్లో 'యోగా'ను పెద్దఎత్తున ప్రోత్సాహించారు. ప్రభుత్వాలనుండి, సమాజంనుండీ విధానపరమైన ప్రోత్సాహం ఉంటున్నంది.ఉదయాన్నే లేచి సూర్యకిరణాలు చూస్తూ కొంత వ్యాయామం చెయడం శరీరానికి, మనసుకి కనీసావసరం. యోగ-ధ్యానము ప్రాణాయామము వంటివాటిని మత విశ్వాసానికి సంబంధించిందని కొందరు భావించడం వారి సంకుచిత మనస్తత్వం తెలియజేస్తుంది. నిజానికి యోగా కాణీ ఖర్చులేని సంపూర్ణ ఆరోగ్య జీవన విధానం. వయసుతో నిమిత్తంలేకుందా శరీరం కండరాలు అనుమతించినంతరకు ఆసనాలు వేయవచ్చు.
ఇక ధ్యానం శ్వాసపై ధ్యాసను నిలిపే ప్రక్రియ. యోగా ధ్యానాలతో కండలు పెరగకపోయినా శారీరక ధృడత్వం, మానసిక స్థిరత్వం పెరుగుతాయి. ప్రపంచ యోగా దినోత్సవం జూన్ 21 తేదీన నిర్వహించుకోవడం యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడానికి అన్ని దేశాల నుండి పెద్ద మద్దతు వచ్చింది.
★ధూమపానం,మద్యపానాలు త్యజించాలి★
ధూమ పానం, మద్యపానాలు వల్ల కూడా చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు వీటితో సంక్రమించే కేన్సర్, మధుమేహం, పక్షవాతం గుండెజబ్బుకు ఆదనపు మద్దతునిస్తాయి. ఈఅలవాట్లను విసర్జించడానికి కావలసింది మానసిక స్థైర్యం. సాంప్రదాయిక అలవాట్లు, ఆహారవిధానాలకు దూరమై తిరోగమన పద్ధతులకు చేరువయ్యాం.
★ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం★
కావున ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకుని మానసికంగా శారీరకంగా సామాజికంగా దూరంగా ఉండి సరైన ఆహార నియమాలు పాటిస్తూ యోగా ప్రాణాయామము వ్యాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవన విధానంతో గుండెజబ్బులను దరిచేరనీయకుండా చూసుకోవచ్చు. ప్రతి ఒక్క పౌరుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ హృదయం పదిల పరుచుకొని గుండెపోటు ముప్పు నుంచి తమను తాము రక్షించుకుంటారని ఆశిద్దాం.

**కామిడి సతీష్ రెడ్డీ,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**



## వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

**బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు**

**మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ**

జమ్మూ:

తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు.
జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

(ఆధ్యాత్మిక చింతన)

# తెలంగాణలో బతుకమ్మ సందడి

**తొమ్మిది రోజుల పాటు సాగనున్న పూలపండగ**

తెలంగాణ పూల జాతరకు వేళైంది..తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ రానే వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. మహిళలు ఆడిపాడి ఆనందిస్తారు. ఊరూరా మహిళల సందడి కనువిందు చేయనుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. అలాగే చెరువుకుంటలు జలకళను సంతరించుకున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు.



# దళారుల చేతుల్లో అన్నదాత

- ఎరువుల అమ్మకాలలో ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం
- ఎక్కువ ధరకు అమ్ముతున్న ఫెర్టిలేజర్స్ షాపు యజమానులు
- లైసెన్స్ ఒకరిది.. షాప్ మరొకరిది
- మండలంలో పలు ఫర్టిలేజర్ షాపుల తీరు
- పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

**పినపాక (సెప్టెంబర్ 28) నినాదం న్యూస్**

ముందు చూస్తే నుయ్యి... వెనుక చూస్తే గోయి అనే పరిస్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఎరువులపై నిలువు దోపిడి అధిక ధరల వలన ఫెర్టిలైజర్స్ షాపుల ఆగడాలను భరించలేకపోతున్నమని రైతులు కన్నీటి పర్యంతంగా విలపిస్తున్నారు. పినపాక మండలంలో ఎక్కువ శాతం చదువుకొని గిరిజన రైతులు నిస్వార్థంగా భూమిని నమ్ముకొని చమటను ధారపోసి పంటలు పండించే రైతులకు సున్నం పెడుతున్నారని, రైతుల నడ్డి విరుస్తున్నారు. ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు తమ స్వార్థం కోసం రైతుల జీవితాలతో చెలగాటం



ఆడుతూ కోట్లకు కోట్లు కూడగట్టుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొమ్ము ఒకడిది సోకు మరొకరిది అన్నట్లుగా పినపాక మండలంలో ఫెర్టిలైజర్ షాపులు నడిపిస్తున్నారు. కానీ నిజానికి లైసెన్స్ ఒకరి పేరు మీద వ్యాపారం చేసేది మరొకరు. ఎటువంటి అర్హత అవగాహన అనుభవం లేకుండానే రైతులకు చీడ పురుగు నివారణకు ఇవ్వవలసిన మందులు ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులను మాయ మాటలు చెప్పి అధిక లాభాల కోసం కక్కుర్తి పడి షాప్‌లో ఉన్న ఫెస్టి సైడ్స్ మందులను రైతులకు అంటబెట్టి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ధ్వజమెత్తారు.

పినపాక మండలం పూర్తిగా ఏజెన్సీ కావడంతో ఇక్కడ నివసించే అమాయక గిరిజన రైతులు చదువుకొని తనానిన్ని ఆసరాగా చేసుకుని ఫర్టిలైజర్ షాపు యజమానులు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా గిరిజన రైతుల శ్రమను నిలువు దోపిడి చేస్తు న్నారు. సాధారణంగా యూరియా ఒక బస్తాకి రూ.269 లకు అమ్మ వలసి ఉండగా పినపాక మండలంలో మాత్రం రూ.400పైగా అమ్ముతూ అదనంగా 140 రూపాయలు ఒక్కో బస్తా పై నిలువు దోపిడి చేస్తున్నారు. డిఏపి బస్తా రూ.1350 అమ్మవలసి ఉండగా రూ.1500 వరకు అమ్ము తున్నారు. 20-20-0-13 1250,ఉండగా 1350 వరకు తీసుకుంటు న్నారు. గడ్డి మందు తెలంగాణ రాష్ట్రంలో నిషేధించనప్పటికి రూ.350 ఉండగా 750రూపాయలకి దండుకుంటున్నారు. పొటాషియం రూ.11 50 ఉండగా రూ.1700 వరకు అమ్ముతున్నారు. అధిక ధరలే కాకుండా అప్పు తీసుకున్నప్పటి నుండి అదనంగా వడ్డీ వేస్తూ అ మాయక గిరిజన రైతుల శ్రమను నిలువు దోపిడి చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని తమ ఆవేదన వెళ్ళ బుచ్చుకుంటున్నారు. అధికారులు కాసులకు కక్కుర్తిపడి ఫర్టిలేజర్స్ షోపులపై చర్యలు తీసుకున్న రోజులు లేవని వారు విమర్శిస్తున్నారు. అధికారులు లైసెన్స్ వేరే వాళ్ళ పేరుతో వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పురుగు మందులను అతిగా వాడొద్దు

**- వ్యవసాయ అధికారి సతీష్**



**కోహేడ, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**

రైతులు పంటలపై పురుగు మందులను విచ్చలవిడిగా వాడరాదని వ్యవసాయ అధికారి సతీష్ సూచించారు. శనివారం నాడు కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లో చీడ పీడల నివారణ కోసం నేడు రైతులు ఎక్కువగా పురుగు మందులను వినియోగిస్తున్నారన్నారు. అందులో భాగంగా వాటిని కొనే సమయంలో వాడే విధానంలో రైతులు అవగాహన పెంచుకోవలసిన అవశ్యకత ఉందన్నారు. రైతులు పురుగు మందును కొనే ముందు పురుగు మందు డబ్బా /ప్యాకెట్ ప్యాకింగ్, గడువు తేదీని చూసి తీసుకోవాలన్నారు. రైతులు కూడ విచ్చలవిడిగా పురుగు మందులు పిచికారి చేయకుండా పంటను నిత్యం గమనిస్తూ ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటినప్పుడు మత్రమే పురుగు మందులను పిచికారి చేయాలి, మందు తీసుకునే సమయంలో పురుగు మందు డబ్బా మీద ఉన్నటువంటి లేబుల్ ని క్షుణ్ణంగా చదివి సంబంధిత పంటకి తెగులుకి సంబంధించిన పురుగు మందును మత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఎకరకి కావలసిన ద్రావణన్ని ఒకేసారి తయారు చేసుకోని పంపులో నింపే ముందే కలుపుకోవాలని, పిచికారీ సమయంలో రక్షక దుస్తులు చేతికి గ్లౌజులు,ముక్కుకి మాస్క్, కళ్ళకి రక్షణ అద్దాలు ధరించాలన్నారు. పిచికారి సమయంలో నీరు త్రాగటం, ఆహారం తినటం, పొగాకు నమలడం వంటివి చేయకూడదు.ఆహార పంటలు, కూరగాయలు, పశుగ్రాస పంటలపై పురుగు మందులు పిచికారీ చేస్తే సుమారు 7 నుండి 10 రోజుల తర్వాతే వాటిని కోసి మార్కెట్‌కి పంపాలని పేర్కొన్నారు. వాడేసిన మందు డబ్బాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా గుంత తవ్వి అందులో పూడ్చి పెట్టాలని సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలు



**శంషాబాద్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**

ముచ్చింతల గ్రామంలో కిన్నెర వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ నాగచంద్రిక దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ మండలం, ముచింతల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించి 1997, 2007 వృద్ధుల పరిరక్షణ చట్టం గురించి గ్రామస్తులకు అవగాహన సదస్సుపై కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు రంగారెడ్డి జిల్లా డిడబ్ల్యూఓ పద్మలత, శంషాబాద్ మండల్ ఎంపీడీవో మున్ని, సిడిపిఓ శాంతి శ్రీ, కిన్నెర వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది నాగచంద్రిక దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాధవి, ఖుషి ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి రాజు, నాగేశ్వరరావు,పార్థసారథి, హెల్పేజ్ ఇండియా శ్యామ్, మాజీ సర్పంచులు బి పెంటయ్య, ఒడ్డె సుజాత, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, అంగన్వాడీ టీచర్లు, రాఘవేందర్, మహిళా సంఘాలు, గ్రామంలోని వృద్ధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒగ్గుబీరు కళాకారుల సంక్షేమయాత్రను జయప్రదం చేయండి

**కొడంగల్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**



ఒగ్గుబీర్ల కళాకారుల గడపగడపకు సంక్షేమ యాత్ర సామాజిక చైతన్య యాత్రను జయ ప్రదం చేయాలని ఒగ్గుబీర్ల కళాకారుల సామాజిక చైతన్య యాత్రను నిర్వహించబోతున్నట్లు జిల్లా ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పూజారి శాంతప్ప, ప్రధానకార్యదర్శి ఒగ్గు రవిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి ఒగ్గురవి, అన్ని జిల్లాల అధ్యక్షులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని ఒగ్గుబీర్ల కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయులకు, ఎంఈఓకు ఆత్మీయ సన్మానం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 28 నినాదం న్యూస్**

ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆళ్లపల్లి కాంప్లెక్స్ పలు పాఠశాలల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, సన్మాన గ్రహీత ఇన్చార్జి మాజీ ఎంఈఓ కృష్ణయ్యకు శనివారం లక్ష్మీపురం పాఠశాలలో ఎంఈఓ శాంతారావు అధ్యక్షతన ఘనంగా బదిలీ వీడ్కోలు ఆత్మీయ సన్మానం మహోత్సవం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పలువురు వక్తలు మాట్లాడుతూమా పాఠశాలలో మేము పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి వారు చేసిన కృషిని అదేవిధంగా విద్యార్థులతో సత్సంబంధాలను అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరా మ్, పిఆర్టిఎస్ మండల అధ్యక్షులు మోహన్ బాబు, టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షు లు ఇస్లావత్ నరేష్, జిల్లా నాయకులు సమ్మయ్య, ఎంపీపీఎస్ హెచ్ఎం శ్రీనివాస్, రాందాస్, రామకృష్ణ, కాంప్లెక్స్ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ భూక్య రమేష్, హరినాథ్, రవి, కృష్ణమూర్తి, ముత్తయ్య, సత్యనారాయణ, చందరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**పినపాక (సెప్టెంబర్ 28) నినాదం న్యూస్**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ మాల్సూర్ శనివారం నాడు క్రాస్ రోడ్‌లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొత్త నెంబర్ల నుంచి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ మొబైల్ కి వచ్చే ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, వామ హస్తం సామాజిక మాధ్యమాల్లో లింకులు పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్ జాబ్స్ ద్వారా వర్క్ ఫ్రం హోం అంటూ, ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసగించ డానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అపరిచితమైన కాల్స్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.

### భద్రాద్రి పవర్ ప్లాంట్ అగ్నిప్రమాదంలో

## కాలి బూడిదైన భారీ ట్రాన్స్ఫార్మర్

### చెన్నైకు తరలింపు

**మణుగూరు సెప్టెంబర్ 28( నినాదం న్యూస్) :**

భద్రాద్రి పవర్ ప్లాంట్ లో గత నెలలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో రూ.50 కోట్లకు విలువచేసే భారీ ట్రాన్సార్మర్ కాలి బూడిదయింది. దానిని శనివారం చెన్నైకి బీహెచ్ఈఎల్ కంపెనీ తరలించారు. ఈ ప్రమాదంతో పవర్ ప్లాంట్‌లో రెండో విభాగంలో భారీ నష్టం జరిగింది. దీంతో 1080 మెగావాట్స్ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది. ఈ ట్రాన్సర్ కాలీ బూడిద అవటంవలన 270 మెగావాట్లు విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడింది. ప్రమాద జరిగిన ప్రదేశంలో భారీ శబ్దంతో కూడిన నిప్పురవ్వలు వెదజల్ల పడ్డాయి. రెండు సంవత్సరాలు కూడా కాకుండా అనే నిర్మాణం చేపట్టిన భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో ఇటువంటి సంఘటన జరగడం పలు విమర్శలకు తావిచ్చింది. ఈ సంఘటనతో రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీతో విచారణ చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణంలో క్రిటికల్ అండ్ సబ్ క్రిటికల్ నిర్మాణంపై అనేక అనుమానాలకు తావిచ్చింది. పవర్ ప్లాంట్ లో ప్రాణ నష్టం జరగకపోయినా ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగినట్లు నిపుణుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన ట్రాన్సార్మర్ను చెన్నైకు తరలించే క్రమంలో భారీ క్రేన్ల సహాయంతో, పొడువాటి ట్రాలీ మీద తరలిస్తున్న సమయంలో ట్రాఫిక్ లో భారీగా అంతరాయం ఏర్పడింది. 850 టన్నుల బరువు ఉండే ఈ ట్రాన్సార్మర్ తరలించడం జెన్కోకి తలకి మించిన భారంగా మారింది. ఈ భారీ ట్రాలీ ద్వారా ట్రాన్సార్మర్ను చెన్నైకు తరలించాలంటే సుమారు మూడు నెలల కాలం పడుతుందని అధికారులు అంచనా వేశారు. ఉదయం మణుగూరు పట్టణం నుంచి భారీ ట్రాలీ ద్వారా ట్రాన్సర్ తరలించే క్రమంలో, ట్రాఫిక్ అంతరం ఏర్పడి పట్టణం దాటించేందుకే గంటలు తరువాయి సమయం తీసుకుంది. ఈ ట్రాన్సారం ఖాళీ బూడిదవడానికి రెగ్యులర్గాపనిచేసే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వైఫల్యం వల్లనే జరిగినట్లు నిర్మాణం పనులు



చేపట్టిన బీహెచ్ఈఎల్ కంపెనీ ఆరోపిస్తుంది. రెగ్యులర్ గా చేయవలసిన మెయింటినెన్సు నిర్లక్ష్యం చేయటం వల్లనే ఈ ట్రాన్సారానికి భారీ నష్టం జరిగినట్లు నిర్మాణం పనులు చేపట్టిన బీహెచ్ఈఎల్ కంపెనీ పేర్కొంటుంది. ఈ ట్రాన్సర్ స్థలంలో మరో ట్రాన్సారం నిర్మించాలంటే మినిమం ఆరు నెలలు కాలు వ్యవధి పడుతున్నట్లుగా బీహెచ్ఈఎల్ కంపెనీ అంచనా వేస్తుంది. ఈ దుర్ఘటనకి కారణం క్రిటికల్ లేక సబ్ క్రిటికల్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే భద్రాద్రి పవర్ ప్లాంట్ పై రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీతో విచారణ కూడా చేపట్టింది. ఆ విచారణలో అనేక అవక తవకలు జరిగినట్లు కూడా విచారణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుత్తేదారుతో చేసుకున్న ఒప్పందం విస్మరిస్తూ సూపర్ క్రిటికల్ నిర్మాణాన్ని వదిలేసి సబ్ క్రిటికల్ గా నిర్మించడం పలు ఆరోపణలకు తావిస్తుంది. భద్రాద్రి పవర్ ప్లాంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయిన భారీ ట్రాన్సార్మర్, చెన్నై కు తరలించి దానినే మరమ్మత్తులు చేసి తీసుకొని వచ్చి నిర్మిస్తారా? లేక దాని స్థలంలో మరో కొత్త ట్రాన్సార్మర్ను తీసుకొని వచ్చి ఫిట్టింగ్ చేస్తారా అనే విషయంపై జెన్కో నుంచి గాని, బీహెచ్ఈఎల్ గాని సరైన సమాధానం ఇవ్వకపోవడం వల్ల అనుమానాలకు తావిస్తోంది.

## రెవెన్యూ ఆదాయం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**

రెవెన్యూ అధికారులు ఆదాయ పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో భువన్ యాప్‌లో సర్వే డేటా నమోదు పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ఐల వారిగా కేటాయించిన డివిజన్ ప్రాతిపదికన భువన్ యాప్‌లో నమోదు చేసిన అసెస్మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్డేట్ (నవీకరణ) ప్రోఫార్మా లో అసెస్మెంట్ సమాచార నమోదు తీరును అధికారులు ఆర్ఐలకు దృశ్య మాధ్యమం ద్వారా వివరిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వోలు యూసిఫోద్దీన్, శ్రీనివాస్, షహజాదీ బేగం, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

**- సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యుడు తోటపల్లి శంకర్**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 28:నినాదం న్యూస్,**

స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అని, భారత మాతకు విముక్తి కల్పించడానికి ప్రాణత్యాగం చేసిన అమరుడు భగత్ సింగ్ జీవితం యువతరానికి స్ఫూర్తిదాయ కమని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యుడు తోటపల్లి శంకర్ కొనియాడారు. సీపీఐ కాప్రా మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లో భగత్ సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యుడు తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతూ స్వాతంత్ర్యంకోసం చివరిశ్వాస వరకు పోరాడిన పోరాటయోధుడని అన్నారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, శ్యామల లత, స్వరూప, ఎల్లయ్య, అశోకాచారి, మల్లిక, నాగేశ్, కృష్ణ, మహేశ్, యాదగిరి పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించిన తీదేడు వాసులు

**చింతపల్లి , సెప్టెంబరు 28(నినాదం న్యూస్)**



మండలంలోని తీదేడు గ్రామంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌లను మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్‌లు శనివారం ఘనంగా సత్కరించారు. మొదటిసారిగా తమ గ్రామానికి వచ్చిన నాయకులను శాలువాలతో సత్కరించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు. ఈకార్యక్రమంలో దాసరి మారయ్య, గునమోని శ్రీనివాస్ ముదిరాజ్, సందే లక్ష్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,మల్లిగారి యాదయ్య,సందే కిరణ్,మర్ల శ్రీరాములు,కొరివి యాదగిరి,రసిక శంకర్,రసిక వెంకటేష్,మద్రు మీనా రావు,కల్లు శ్రీను,సందే వెంకట్,సాయి,వెంకటయ్య,అంజయ్య రామలింగం,బెక్కం శ్రీను,సందే చంద్రయ్య,తిరుమని విష్ణు,దాసరి వెంకటయ్య,మర్ల శేఖర్,దాసరి శంకర్,ఉడుత లింగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి అలవాట్లతోనే గుండెకు ఆరోగ్యం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

మానవ శరీరంలో అతి ముఖ్యమైన బాగం గుండె అని, మన అలవాట్లతోనే గుండె ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుర అలవాట్లకు దూరంగా ఉండాలని , లేకుంటే అనారోగ్యాలకు గురి అవుతారని అవగాహన కల్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్. విపిన్ కుమార్ ,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్. పవన్ కుమార్. డాక్టర్ రణధీర్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రసాద్. డాక్టర్ ప్రేమ్ సింగ్ ,సామాజిక ఆరోగ్య అధికారులు దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, డిప్యూటీ డెమో .సంపత్, ఎంపీహెచ్వో సురేష్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ .భూపాల్ రెడ్డి ,సూపర్వైజర్స్ దేవేందర్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ఓటర్ లిస్ట్ సిద్ధం

**- గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రణయ్**

**దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్థానిక ఎన్నికలకు ఓటర్ లిస్టును ఇంటింటి తిరుగుతూ సిద్ధం చేశామని మహబూబాద్ జిల్లా మరిపెడ మండల తానంచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రణయ్ అన్నారు. ఓటర్ లిస్టును గ్రామ పంచాయతీ భవనం ముందు ఉంచడం జరిగిందని తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి కాడెద్దులు మృతి

**- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**



**దోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ )**

విద్యుదాఘాతంలో కాడెద్దులు మృతి చెందిన సంఘటన మరిపెడ మండలం మూలమద్రితండ గ్రామ పంచాయతీ శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం చోటు చేసుకు ంది. బాధిత కౌలు రైతు భూక్య బిచ్చ కథనం ప్రకారం... మూలమద్రితండాకు చెందిన కౌలు రైతు భూక్య బిచ్చ వ్యవసాయ పనుల నిమిత్తం తన కాడెద్దులను తొలుకుని వెలుతున్నాడు. ఈ క్రమంలో వ్యవసాయ క్షేత్రాల డొంక దారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ తీగకు ఎద్దులు తగిలాయి. దీంతో విద్యుత్ షాక్‌కు గురైన కాడెద్దులు అక్కడి అక్కడే మృతి చెందాయి. మృతి చెందిన కాడెద్దుల విలువ రూ. 1.50 లక్షలు ఉంటుందని, వ్యవసాయం చేసే అదును సమయంలో ఎద్దులను కోల్పోవడం తమకు చేయి విరిగినంతా పనయిందని కౌలు రైతు దంపతులు బిచ్చ,లింగమ్మ బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కౌలు రైతు దంపతులు వేడుకున్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కడిగిన ముత్యం

**- ఈడి దాడులు బిజెపి ఆడుతున్న రాజకీయ కుట్ర**

**- ఉడుముల రవీందర్ రెడ్డి**

**పినపాక (సెప్టెంబర్ 28) నినాదం న్యూస్**



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసాల్లో ఈడీ దాడులు బీజేపీ ఆడుతున్న రాజకీయ కుట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి వీరాభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన పినపాక మండలం ఈ బయ్యారంలో మాట్లాడారు. ఈడీ దాడులు బీజేపీ రాజకీయ కుట్ర అని, ప్రభుత్వంలో ఉన్న పెద్దలపై దాడులు చేసి బీజేపీ భయపెట్టాలని చూస్తోందన్నారు.రాజకీయ వ్యతిరేక పక్షాలపై నిరంతరం దాడులు చేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వంలో ఉన్న నాయకులను భయపెట్టి మానసికంగా దెబ్బకొట్టాలని బీజేపీ చూస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీనికి బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలో ప్రజా బలంతో మంత్రి శ్రీనివాసరెడ్డి బలంగా పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజలకు తీసుకెళు తున్నారన్న కారణంతోనే ఈడీ, దాడి చేసిందన్నారు. ఈ దాడీని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మని చెప్పారు. బీజేపీ రాజకీయంగా ఎదుర్కోవాలని ఆర్థికంగా దెబ్బతీసే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. ప్రతిపక్ష నేతల నైతిక ధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను మోడీ, అమిత్ షా, అదానీలు, అంబానీలు మానుకోవాలని సూచించారు.

## పెద్ద మల్లయ్య సేవలు చిరస్మరణీయం

**- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**చింతపల్లి, సెప్టెంబరు 28(నినాదం న్యూస్)**

మండలంలోని నెల్వలపల్లి గ్రామంలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శనివారం పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరుగు పెద్ద మల్లయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బూరుగు మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,రమావత్ తులిసి రామ్, తీదేడు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి, సోసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి, ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మద్రు రామారావు, శిమర్ల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 28 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ప్రేమ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాహారంతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, తద్వారా అనేక ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే పోషకాహార పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జాటోత్ చారణ్ బాయి ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ప్రమీల, ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్ సుజాత, గ్రామ పెద్దలు మహిళలు గర్భిణీలు బాలింతలతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానికం కోసం ఫైనల్ ఓటర్ల జాబితా



**నూతనకల్ సెప్టెంబర్ 28 నినాదం న్యూస్**
సర్పంచ్ ఎన్నికల పల్లెపోరు కోసం ఓటర్ల ఫైనల్ జాబితా మండల ప్రజా పరిషత్ లో శనివారం విడుదల చేశారు. పంచాయతీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. 17 గ్రామపంచాయతీలో సంబంధిత వార్డు వైజ్ ఓటర్ జాబితాను సవరించి గ్రామపంచాయతీ కార్యాలయలో కార్యదర్శులకు లిస్టు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో సునీత విలేకరుల సమావేశంలో అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో గంజాయి పట్టివేత



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 నినాదం న్యూస్:**
జిల్లా మధ్య నిషేధ అబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న సాయంత్రం 02.30 సమయంలో రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతంలో వికారాబాద్ ఎండు గంజాయి అమ్ముచున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ స్టేషన్ వికారాబాద్ బృందాలు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కర్ణాటకకు చెందిన వజీద్ దగ్గర సోదాలు నిర్వహించగ 176 గ్రాముల ఎండు గంజాయి లభించింది. వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ కే. శ్రీనివాస్, సీఐ రాఘవీణ తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలూ బి.ప్రేమ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ వారి సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి,హనుమంతు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## సిసి రోడ్లు వేయించండి

**- కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన మిథిలా నగర్ రోడ్ నెం -10 కాలనీ వాసులు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ మిథిలా నగర్ రోడ్ నెం -10 కాలనీ వాసులు సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధుల మంజూరు చేయాలని మద్ది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే మిత్రులారా సిసి రోడ్ల నిర్మాణం కోసం అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరీష్ కుమార్, అరుణ్ కుమార్, రాము, సందీప్, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చింతపల్లి, సెప్టెంబరు 28(నినాదం న్యూస్)**
అంగన్వాడి కేంద్రాలతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిడిపిఓ సక్కుభాయి సూచించారు. మండలం లోని వి టి.నగర్‌లో శనివారం జరిగిన సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులను దృష్టిలో ఉంచుకొని పరిసరాలలో పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో హాజరు శాతం పెంచడానికి కృషి చేయాలని ఆమె ఆదేశించారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రి స్కూల్ కార్యక్రమాలను అమె సమీక్షించారు. ఈ సమావేశంలో సూపర్ వైజర్‌లు, సుగుణ, పార్వతి, సెక్టార్ పరిధిలోని అంగన్వాడి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు







**చింతపల్లి, సెప్టెంబరు 28(నినాదం న్యూస్)**
ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసే రైతుకు నకిలీ విత్తనాల బెడద తప్పడం లేదు. లక్షల రూపాయలు పెట్టుబడులుగా పెట్టి పంటను సాగుచేసిన రైతుకు చివరకు పంట దిగుబడి దశలో నకిలీ విత్తనాలు నట్టేట ముంచడంతో రైతులకు దిక్కు తోచని పరిస్థితి ఏర్పడుతుందని తెలుస్తోంది. మండల కేంద్రానికి చెందిన కొడారి వెంకటయ్య చెరువు కింద నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని ఒక రకం వరి వంగడాలను తుఖం పోసి వరి నాట్లు వేశాడు. అయితే కేవలం రెండున్నర మాసాలలో ఆ వంగడాలు పంట దశకు చేరుకోవడంతో రైతు దిక్కుతోచని స్థితిలో, చేసేదిలేక అధికారుల చుట్టూ తిరుగుతూ తనకు న్యాయం చేయాలని వేడుకోవడం కనిపించింది. మార్కెట్లో నకిలీ వరి వంగడాల విక్రయాన్ని నివారించడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా వరి పంట చేతికి రావడానికి 120 నుంచి 150 రోజులు పడుతుంది. కానీ వెంకటయ్య నాటిన వరి కేవలం 75 రోజులకే పంట దశకు చేరుకోవడం పట్ల పక్క పొలాల రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఒక ఎరువుల దుకాణంలో నాలుగు బస్తాల ఒక రకం వరి విత్తనాలను కొనుగోలు చేసి, కౌలుకు తీసుకున్న నాలుగు ఎకరాలలో నాట్లు వేయగా కేవలం 75 రోజులకే వరి నారు అసాధారణ స్థాయిలో కాపు దశకు చేరుకోవడంతో రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మండల కేంద్రంతో పాటు వెంకటేశ్వర నగర్, కురుమేడు, వింజమూరు, గ్రామాలలో ఎరువుల దుకాణాలను అధికారుల తనిఖీలు తరచుగా నిర్వహించక పోవడంతో నకిలీ విత్తనాల విక్రయాలు అడ్డగోలుగా సాగుతున్నాయని సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రైతు వేదికలలో రైతులకు పంట వేసే సమయంలో సరైన సలహాలు,సూచనలు, యాజమాన్య పద్ధతులు, తదితర అంశాలపై అవగాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు. చింతపల్లి చిన్న చెరువు కింద నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని, నష్ట పోయిన తనకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు. వెంకటయ్య తన సమస్యను వ్యవసాయ శాఖాధికారులకు తెలియజేయ డంతో సోమవారం మండల వ్యవసాయాధికారి శ్రావణ కుమారి, ఏఇఓ నరసింహులు పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వెంకటయ్య తాను కొనుగోలు చేసిన విత్తనాల సంచిని అధికారులకు చూపించారు. ఏవో శ్రావణ కుమారి మాట్లాడుతూ విత్తనాలను కొనుగోలు చేసిన రశీదు,నాట్లు వేసిన సమయం, వేసిన ఎరువుల వివరాలను తెలియజేస్తూ ఒక దరఖాస్తును తమకు పెట్టుకోవాలని సూచించారు. దర ఖాస్తు తీసుకున్న తర్వాత డివిజన్ అధికారులు, శాస్త్రజ్ఞులు, పంటను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పంట పరిశీలననంతరం విత్తన సంస్థ ద్వారా రైతుకు నష్ట పరిహారం చెల్లించడానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలి

**- యువజన ఉత్సవాలతో ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది**
**- స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ దివాకర టీస్.**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
మన దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీస్ యువతను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ భవనంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్ మేళా, యువజన కళాకారుల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు. కాగా యువజన కళోత్సవాల సందర్భంగా జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా యువజన క్రీడా అధికారి ఇంచార్జీ తుల రవి, అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**చింతపల్లి ,సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, గోవిందు రవికుమార్, వందనపు ఆంజనేయులు, మేకల నరసింహ, బొలుసాని సత్యనారాయణ, వనం మధు, కంబాలపల్లి చెన్నయ్య, గోవిందు ప్రసాద్, సోమరాజు ప్రదీప్, బొడ్డు మహేష్, కందుకూరి గిరి, కొప్పుల శంకర్, గజ్జ అభినవ్, భోగరాజు అజయ్, కొడిదాల శీను, కదారి కృష్ణ, పసునూరు నాగార్జున, కంచుకట్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి వరం: ఎమ్మెల్యే



**నూతనకల్ సెప్టెంబర్ 28 నినాదం న్యూస్**
అన్నివర్గాలకు సంక్షేమం అందే విధంగా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం ఉమ్మడి నూతనకల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు తాసిల్దార్ కార్యాలయంలో నూతనకల్ 55, మద్దిరాల 7 మొత్తం 62 మందికి కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పేదలకు తొందర సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరాలని తన సొంత డబ్బులతో నెలకు 25 వేలు ఇస్తూ సెక్రటేరియట్‌లో ప్రత్యేక వ్యక్తిని ఉంచానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ నాగం జయసుధ, తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పన్నాల రమ మల్లారెడ్డి, సజ్జన్ నాయక్, పశువుల అశోక్ యాదవ్, మోహన్ నాయక్, తదితరులు ఉన్నారు.

## విద్య అందరికీ అందేలా చూడాలి

**- మరిపెడ మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన అనితాదేవి**
**- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బృందం**



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ )**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులురాలుగా విధులు నిర్వహిస్తున్న అనిత దేవి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బృందం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. అందరికీ విద్య అందేలా చూడాలని నిష్పక్షపాత పాలన అందించాలని నెలకు రెండు సార్లు ప్రతి పాఠశాలను సందర్శించి పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని బృందం సభ్యులు విద్యాధికారిణి కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య,తెలంగాణ రాష్ట్ర ఐక్య ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధన చారి,మండల బాధ్యులు గోవర్ధన్, ప్రభాకర్,సభ్యులు మంగు, మురళీకృష్ణ, దేవులా,నెహ్రూ,శ్రీశైలం, మంగు,మంగిలాలు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజంకై ఉద్యమిద్దాం

**అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి**



**కోదాడ, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**
కులరహిత సమాజంకై ఉద్యమిద్దాం అని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. శనివారం నాడు కొమరబండ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపులో భాగంగా, అరుణోదయ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 151వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి మాట్లాడుతూ... భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి కుల వ్యవస్థ ఉన్నదని ఇది నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ అని అన్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాలైన కింది కులాలకు సంబంధించిన ప్రజలు అనేక వివక్షతకు దాడులకు గురవుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. విజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా కులం పేరుతో నేటికీ అనేక చోట్ల దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు కుల వివక్షతను రూపుమాపడంలో చిత్తశుద్ధి లేదని అన్నారు పాలకులే ప్రజలను కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. ఈ కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలంత చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని, కుల వ్యవస్థ అంతంకై పోరాడిన అనేకమంది మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామళ్ళ సైదులు, మద్దెల ప్రతాప్, మద్దెల వెంకన్న, రజనీ కుమార్, అనంతరావు, బొబ్బయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- గరీబ్ నగర్‌లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ సూచించారు. శనివారం నాడు ఆయన గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్‌లో పారిశుద్ధ్య, వాటర్ సప్లయ్‌కి సంబంధించిన పలు సమస్యలపై గ్రామ పెద్దలతో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పలు వీధులలో పేరుకుపోయిన చెత్తను, మురుగు కాలువలు శుభ్రం చేయడం లాంటి శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని, మున్సిపల్ జవాన్ కు సూచించారు. వాటర్ సప్లయ్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దోమలు,ఈగలు వ్యాప్తి చెందకుండా వెంట వెంటనే అర్బన్ మలేరియా సిబ్బందిచే మందులు పిచికారీ చేయడం, నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా స్వీయ పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని కోరారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ, నాయకులు బొజ్జం తిరుపతి, రాజారాం,ఎస్ కె అంజాద్, బొంత రవికుమార్, పూర్ణ, ఆకుల శ్రీకాంత్, గిరిశెట్టి అశోక్, మెండు రామకృష్ణ, మున్సిపల్ జవాన్ రాజేష్, సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది,గరీబ్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హాస్యనటుడు వేణుమాధవ్ జన్మదిన వేడుకలు



**కోదాడ, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
కోదాడలో "తెర" సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో సినీ హాస్య నటుడు, కోదాడ నివాసి వేణుమాధవ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య పాల్గొని వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలో వాడ వాడ వేణుమాధవ్ అడుగుజాడలు కనిపిస్తాయని, అంతేకాకుండా తన హాస్యం చేత మిమిక్రీ, నటనతో అందరిని కడుపుబ్బ నవ్వించి రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రుడయ్యాడు అని ఆయన అన్నారు. దాదాపు 500కు పైగా సినిమాలలో నటించి అనేక అవార్డులు, సన్మానాలు పొంది రాష్ట్రానికి పేరు తీసుకువచ్చి, కోదాడ పేరుని ఉచ్చస్థితిలో నిలిపాడని అన్నారు. వేణు భౌతికంగా లేకపోయినప్పటికీ తన నటించిన సినిమాలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని ఆయన గుర్తు చేసుకున్నారు. వేణుతో తన ప్రస్థానం 35 సంవత్సరాలపై మాటే అని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మరో ముఖ్య అతిథి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... వేణుమాధవ్ తో కే.ఆర్ఆర్ కళాశాలకు విడదీయరాని అనుబంధం ఉందని, కళాశాలలో చదివేటప్పుడు విద్యార్థి సంఘ ఎన్నికలలో హుషారుగా తన ఆటపాటలతో అందరిని అలరించేవాడని, ఆ తర్వాత సినిమా రంగంలో ప్రవేశించి నటనలో తనదైన శైలిలో రాణించి నంది అవార్డును పొందడం మా అందరికీ గర్వ కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళామండలి సభ్యులు షేక్ మీరా, కోలా శ్రీనివాసరావు, తోట రంగారావు, బూర సైదారావు, మాలోతు సైదానాయక్, షేక్ యాకూబ్, పాలూరి సత్యనారాయణ, చలిగంటి రామారావు,గార్లపాటి వీరారెడ్డి, సుంకర సత్యనారాయణ, బుడిగం నరేష్, సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, దర్శకుడు తిరుప్, సంగీత దర్శకుడు కొండలు, పబ్బా గీత, ఓరుగంటి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

- జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి
- జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి ముఖేష్




**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం న్యాయమూర్తి ముకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేసులలోని ఇరువు వర్గాల కక్షిదారులు రాజీపడ దగిన కేసులలో న్యాయమూర్తి సమక్షంలో రాజీకుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సివిల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు,అదేవిధంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రాజీ పడదగిన కేసులన్నిటిని లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కక్షిదారుల అభీష్టం మేరకే రాజీకుదుర్చుతున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్,ప్రధాన కార్యదర్శి సింగతి రాజేష్,న్యాయవాదులు చేను రవికుమార్,సునీల్ థామస్,రాజశేఖర్,ఉమాదేవి శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గుండెవ్యాధి నివారణ దినోత్సవం




**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :**
ప్రపంచ గుండె సంబంధిత వ్యాధుల నివారణ దినము సందర్భంగా డాక్టర్ హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నస్పూర్ వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు పరీక్షలు అవగాహన కార్యక్రమాలు జరిగింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో వేణు మున్సిపల్ చైర్మన్, సతీష్ మున్సిపల్ కమిషనర్, డాక్టర్ ఎస్. అనిత జిల్లా డిప్యూటీ వైద్యాధికారి, డాక్టర్ సమత, డాక్టర్ శివప్రతాప్, డాక్టర్ రుబీనా, సూపర్ వైజర్లు, సిహెచ్‌ఓ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అందరికీ రక్త పోటు బిపి మధుమేహము పరీక్షలు చేయడం జరిగిందని మరియు జీవనశైలిలో మార్పులు తీసుకుంటున్న ఆహార పదార్థాలు వ్యాయామం చేయడం, నడవడం వలన స్ట్రెస్కు గురి కాకుండా ఉండడం చెడు అలవాట్లకు దూరంగా ఉండడం వాటిపైన అవగాహన కలిగించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోని పొగాకు వాడటం వల్ల కలిగే అనార్థాల పైన వచ్చే వ్యాధుల పైన అవగాహన చేసి ప్రతిజ్ఞ చేశారు.

## కృషి విజ్ఞాన కేంద్రం మాజీ ప్రధాన కార్యదర్శి ఇక లేరు

- కిసాన్ వొకేషనల్ కళాశాల ఏర్పాటు కు కృషి
- కుష్టి వ్యాధిగ్రస్తులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
- ముద్దసాని సత్యనారాయణ రెడ్డి సేవలు మరువలేనిది

**జమ్మికుంట, సెప్టెంబర్ 28( నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని గ్రామ నవ నిర్మాణ్ సమితి -కృషి విజ్ఞాన కేంద్రం మాజీ ప్రధాన కార్యదర్శి ముద్దసాని సత్యనారాయణ రెడ్డి శనివారం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు.....ముద్దసాని సత్యనారాయణ రెడ్డి కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వేగురు లో 1950 వ సంవత్సరం లో జన్మించారు. న్యాయ వ్యాది పట్టా తీసుకున్నా గాని తాను మాజీ శాసన్ సభ్యులు కీ.శే.పరిపాటి



జనార్దన్ రెడ్డి ఆశయాల మేరకు ఆయన అడుగు జాడల్లో నడిచారు..1986 లో గ్రామ నవనిర్మాణ్ సమితి మొదలయినప్పటి నుండి వివిధ విభాగాలాలో పలు సేవలు అందించారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట విద్యామండలి లో " జనార్దన్ రెడ్డి బిఈడి కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్-హుజురాబాద్ , కిసాన్ వొకేషనల్ కాలేజ్-జమ్మికుంట లను స్థాపించి చాల మందికి స్వయం ఉపాధి పొందేలా తీర్చి దిద్దారు..ఎందరో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులుగా మార్చారు..గ్రామ నవ నిర్మాణ్ సమితి ఆధ్వర్యం లో "మద్యపానం నిషేధం" నినాదం తో చాటింపు కార్యక్రమాలు,సమూహ చర్చలు ,సమావేశాలు నిర్వహించి చాలా గ్రామాలలో వెలుగులు నింపారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లు నాటించె కార్యక్రమాలు చేపట్టారు..జిల్లా పరిధిలో చాలా కుటుంబాల సమస్యలని ఫామిలి కౌన్సిలింగ్ సెంటర్స్ ద్వారా సామాజిక భాధ్యతలు నిర్వర్తించి, వారి జీవితాలను బాగు పరిచారు...కుటుంబ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలతో జనాభా నియంత్రణ పై ఊరూరా అవగాహన కల్పించారు...కుష్టు నివారణ సంఘ్ ద్వారా వేలాదిమంది కి ఆరోగ్య పరిరక్షణ భాధ్యతలు తీసుకొని, వారందరికి పునరావాస కేంద్రాలను వాసాల మర్రి ,తనుగుల గ్రామాలలో ఏర్పరిచారు.ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా చాలా మంది యువతకు పెద్దలకు వివిధ గ్రామాలలో కార్యక్రామాలు నిర్వహించారు.జమ్మికుంట ఆశ్రమ పాటశాల ఏర్పాటులో కూడా తనవంతు సాయం చేసారు.. న్యాయ పరమైన చట్టాలపై అవగాహన కార్యక్రమాలను ను గ్రామీణ యువతకు ,అధికారులకి వివిధ సమావేశాల ద్వారా చేరేలా చేసారు.1992 వ సంవత్సరం లో కేవికే లో చేరి రైతుల పక్షపాతిగా వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు...2019 వ సంవత్సరం లో కేవికే సేవలనుండి స్వతహాగా అనారోగ్య దృష్ట్యా విధుల నుండి నిష్క్రమించారు...

## జాతీయ లోక్ అదాలత్‌లో 1182 కేసుల పరిష్కారం

**- సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య**

**చేవెళ్ళ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):-**
కోర్ట్ కేసుల్లో ఉన్నవారు కక్షలు పెంచుకొని సమయం వృధా చేసుకోకుండా రాజీయే రాజా మార్గంగా, సమస్యలను పరిష్కరించుకొని స్నేహ భావంతో మెలగడానికి సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందని చేవెళ్ల కోర్ట్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ న్యాయమూర్తి కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకోవడానికి చేవెళ్ల కోర్టు ఆవరణంలో ఈ నెల సెప్టెంబర్ 23 తేదీ నుంచి 28 తేదీ వరకు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో భాగంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య జూనియర్ సివిల్ జడ్జి పిబి.కిరణ్ కుమార్, లోక్ అదాలత్ స్పెషల్ ఆఫీసర్ జె.సాంబశివరావుతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. రైతు బ్యాంకులో తీసుకున్న రుణం తీర్చకపోవడానికి కుటుంబ ఆర్థిక స్థితిగతులు ప్రధాన కారణమన్నారు. బ్యాంకు నిబంధనలపట్ల రైతుకు సరైన అవగాహన లేకపోవడంతో ఋణం సకాలంలో చెల్లించకపోవడం మరో కారణమన్నారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి వీఆర్ఏలను నియమించాలి

## కలెక్టర్ పమేలా సత్పతికి వినతి



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ ):**
వ్యవసాయ శాఖలో కేంద్ర ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ సహాయకులను నియమించుటను గూర్చి భారత ప్రభుత్వ డిజిటల్ క్రాప్ సర్వే తెలంగాణ రాష్ట్రంలో అమరు చేయుచున్న సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులకు తీవ్ర పనిభారం తో ఆరోగ్యపరంగా మానసికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ప్రస్తుతం వ్యవసాయ శాఖలో రైతు భరోసా, రైతు బీమా, పంట రుణమాఫీ, పంట కూత ప్రయోగాలు, వరి ధాన్య సేకరణ, క్షేత్ర సందర్శనలు, రైతులకు నిత్య వ్యవసాయ సూచనలు లాంటి 49 రకాల పనులు నిర్వహిస్తున్నారు వాటికి తోడుగా కొత్తగా డిజిటల్ క్రాఫ్ సర్వేను కూడా వారి నెత్తిన వేశారు. ఈ విషయాన్ని ఈరోజు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని కలిసి సమస్యల గురించి ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా అమలవుతుందో తెలియజేయడం జరిగింది దానికి శాసనసభ్యులు స్పందిస్తూ ఈ విషయాన్ని శాఖ మాత్యులుకి వివరించి ప్రతి ఒక్క గ్రామానికి వ్యవసాయ గ్రామ సహాయకూనిగా శాశ్వత పద్ధతిలో లేదా తాత్కాలిక పద్ధతిలో నియమించడానికి తగిన సూచనలు చేస్తానని మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేయడం జరిగింది. మరియు కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సుడా చైర్మన్ కి కూడా సమస్యలను గూర్చి విన్నవించడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి వరకు చేరేలా మరియు సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, అదేవిధంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని కలిసి సమస్యలు తెలియజేయడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.డిజిటల్ క్రాప్ సర్వేపై కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి గారిని టి ఎన్జీవో జిల్లాఅధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి అమలులో ఎదురవుతున్నటువంటి కష్టనష్టాలను వివరించడం జరిగింది వ్యవసాయ శాఖలో 65 శాతం మంది మహిళ ఉద్యోగులు నిర్మానుష ప్రదేశాలు, కొండలు, గుట్టలు లాంటి ప్రదేశాలలో భద్రత కొరబడును, డీసీఎస్ లో 25 మీటర్ల నుండి తీయవలసిన ఫోటోను 500 మీటర్ల నుండి తీసేలా అనుమతించాలి, అదేవిధంగా ప్రతి ఏఈవో కు ఒక కోటి రూపాయల రిస్క్ అలవెన్స్ కల్పించాలి, ప్రతి రెవెన్యూ గ్రామస్థాయిలో ఒక వ్యవసాయ సహాయకులు కేటాయించాలి అని తెలియజేయడం జరిగింది దానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సాధ్య సాధ్యాలను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాను అన్నారు.. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ,సెక్రెటరీ సంగం లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గూడా ప్రభాకర్ రెడ్డి గారు, టీఎన్జీవో కేంద్ర సభ్యులు రాగి శ్రీనివాస్ కిరణ్ కుమార్ , వ్యవసాయ శాఖ అధికారులు చింతల శ్రీనివాస్ , కళ్లెం శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల రాము కరీంనగర్ జిల్లా వివిధ మండలాల వ్యవసాయ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచే షార్ట్ ఫిల్మ్‌లు రావాలి





**-దిక్చూచి ప్రివ్యూలో చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
సమాజాన్ని చైతన్యపరిచేవి, మంచి సందేశాన్ని ఇచ్చే షార్ట్ ఫిల్మ్‌లు నిరంతరం వస్తూ ఉండాలని చంచల్‌గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో దిక్చూచి అనే షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, డా. స్రవంతి, డా. ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్యను ఇతివృత్తంగా తీసుకొని చిన్న చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ప్రివ్యూలో చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి సత్వర శిక్షలు అమలు కావాలని, బాలికలు, మహిళలపై జరిగే వేధింపులు, అఘాయిత్యాలపై చేసే వారికి భయం ఉంటుందన్నారు. ప్రతి మనిషిలో ఒక మార్పు కోసం ఈ చిత్రం దోహదపడుతుందన్నారు. ఈ చిత్రాన్ని రమేశ్ బాబు కొమటి నిర్వహించగా, శివనాగరాజు దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, డాక్టర్ స్రవంతి, డా. ఇందిరా ప్రియదర్శిని, సినిమా డైరెక్టర్ శివనాగరాజు, నిర్మాత రమేష్‌బాబు కొమటి, నటి హేమ, యాక్ సభ్యులు కొన్నె దేవేందర్, గంగాధర్, సినిమా బృందం ఆర్యన్ వర్మ, దినేష్619, క్రేజీ బాయ్స్ సాయి కిరణ్, డా. స్నిగ్ధ, ఎడిటర్ కేతన్ కుమార్ గౌడ్, కెమరామెన్ నవీన్ కుమార్ పొన్నాల, కలరిస్ట్ రామోజు మణికంఠ చారీ, మ్యూజిక్ హర్ష భరద్వాజ్, అసిస్టెంట్స్ గా జాఫరీ వలి, కృష్ణవంశీ సాంకేతికంగా పని చేసారు.

# దేశీదారు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

**కాగజ్ నగర్ సెప్టెంబర్ 29 (నినాదం న్యూస్):**
కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి. శ్రీనివాస రావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు.. టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్, ఎస్ఐ వెంకటేష్ లు తమ సిబ్బందితో కలిసి కాగజ్‌నగర్ టౌన్ ఏరియా శుభాష్ చంద్ర బోష్ కాలనీ మారియు విజయ్ బస్తీ లో నిషేధిత దేశీ దారు మద్యం ను పట్టుకోవడం జరిగింది. సీఐ రాణాప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ టౌన్ ఏరియా లోనీ శుభాష్ చంద్ర బోష్ కాలనీ మారియు విజయ్ బస్తీ లో నిషేధిత దేశీ దారు మద్యం జోరుగా విక్రయిస్తున్నారు అన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామని, ఈ దాడులలో శుభాష్ చంద్ర బోష్ కాలనీ కి చెందిన 01). రతన్ గుప్తా %ం/శీ% కిషన్ గుప్తా, ఇతను మహారాష్ట్ర నుండి తీసుకొంని వచ్చి ఇతర ప్రదేశాలకు సరఫరా చేస్తున్నారు అన్న పక్క సమాచార%శీ% మేరకు విజయ్ బస్తీ పై దాడులు నిర్వెయించి రతన్ గుప్తా %ం/శీ% కిషన్ గుప్తా నుండి 580, 90 %ఎశ్రీ% బాటెల్స్ నిషేధిత దేశీ ధారు వాటి సుమారు విలువ 20,300 రూపాయల గాల మద్యం ను ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి దేశీదారు మద్యం ను స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించి, కేసు నమోదు చేసినట్టు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోను కావద్దని,



దేశీదారు, గుడుంబా, గంజాయి వంటి మత్తుపదార్థాలు అమ్మినా, తయారు చేసినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ హెచ్చరించారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది కానిస్టేబుల్ మధు, రమేష్ లు పాల్గొన్నారు.

# నేటి యువత భగత్ సింగ్ ఆశయాల బాటలో పయనించాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలోని రామటాకీస్ సెంటర్ లో గల భగత్ సింగ్ విగ్రహానికి జిల్లా నాయకులు పూలమాలలు వేసి117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు భరతమాత దాస్యశృంఖలాలను బద్దలు కొట్టడానికి బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టేందుకు చిన్న వయసులోనే విప్లవబాట పట్టిన మహావీరుడు ఆయన అని అన్నారు. రాజ్ గురు,సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటుపై బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తు ఉరికొయ్యలను ముద్దాడుతు ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని పిలుపునిచ్చిన మహావీరుడు అని అన్నారు. బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించాడని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని అన్నారు. అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టి పిడికిలెత్తాలని,ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడి జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బెల్లంపల్లి నూతన కూరగాయల మార్కెట్ కు



అంబేద్కర్ పేరు పెట్టాలని,కాంటా చౌరస్తాకు అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్,నాయకులు సతీష్,పోషన్న,షేక్ మహ్మద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు నేటి యువత ఉద్యమించాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
నేటి యువత ప్రజాస్వామ్య పరిరక్షణకై అలుపెరుగని పోరాటాలు చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి పిలుపునిచ్చారు. భగత్ సింగ్117వ జయంతి సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శనివారం ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు మాట్లాడుతు ఈ దేశ భవిష్యత్తు నేటి యువకుల చేతిలోనే ఉందని,కొన్నిమతోన్మాద పార్టీలు సంస్థలు దేశ సమగ్రతను,లౌకికవాదాన్ని తమ రాజకీయ లబ్ధికోసం విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ లాంటి ఎంతోమంది యువత ప్రాణాలను తృణప్రాయంగా వదిలారు అనే విషయం ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలు,మత్తు పానీయాల వైపు వెళ్లకూడదని విద్యా,ఉపాధి రంగంలో ముందుండాలని కోరారు. యువత ఆయన ఆశయాల బాటలో




పయనించాలని,ప్రభుత్వం భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్,జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సత్యం,ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్,కో కన్వీనర్ సిద్ధార్థ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవేన రవీందర్,నాయకులు పర్వ శ్రీనివాస్,రావుల రవి,మిట్టపల్లి శ్రీనివాస్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 28( నినాదం న్యూస్):**
పోషకాహార లోపం వల్ల కలిగే అర్థాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పెద్దపల్లి లోని నందన గార్డెన్స్ లో శనివారం నిర్వహించిన పోషణ్ మహా 2024 జిల్లా స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. సందర్భంగా గర్భిణులకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ అందించాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. టీచర్లలో పనితీరును గమనిస్తున్నామని, అంకితభావంతో విధులు నిర్వహించే వారిని గుర్తిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్ల నాణ్యతను పరిశీలించాలన్నారు. నాణ్యత లేని, సైజ్ తక్కువ ఉన్న గుడ్లను తిరస్కరించాలని కలెక్టర్ తెలిపారు. పాలు, పప్పు, ఇతర సరుకుల సరఫరాలో సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రక్తహీనతతో బాధపడే గర్భిణీలకు పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల్లో కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన సాగించాలన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించేలా అనువైన స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

**ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలి**
ప్రాధాన్యత క్రమం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద జిల్లాలో చేపట్టిన పనుల , వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణం, మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.సి ఈఈ అనిత, పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 28( నినాదం న్యూస్ ):**
మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రసంగించారు. ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈరోజు జరిగిన లోకదాలతో 3034 కేసులు రాజీ కుదర్చడం జరిగిందని ఇందుకుగాను 76, లక్షల 13 వేల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద సీనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ జితేందర్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్ తో పాటు కోర్టు సిబ్బంది న్యాయవాదులు స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి వ్యాధుల నివారణ కృషి చేయాలని చెప్పారు.

ఆదివారం ⁞ తెలంగాణ
29 సెప్టెంబర్ 2024
www.ninadam.co.in


# క్యాన్సర్ లక్షణాలు... వీటిలో ఏది కనిపించినా నిర్లక్ష్యం వద్దు..


**క్యాన్సర్.. అనేది ప్రాణాంతక వ్యాధి.** లైఫ్ స్టైల్‌లో మార్పులు కారణంగా ఇటీవల కాలంలో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరిగాయి. రకరకాల క్యాన్సర్స్ జనాల్ని బలి తీసుకుంటున్నాయి.వయస్సుతో సంబంధం లేకుండా ఈ మహమ్మారి అటాక్ చేస్తోంది. స్టార్టింగ్ స్టేజ్‌లోనే గుర్తిస్తే.. దీని బారి నుంచి బయటపడొచ్చు. అయితే క్యాన్సర్ సెల్స్ మన శరీరంలో ఫామ్ అవుతున్నప్పుడు కొన్ని సంకేతాలను పంపుతాయి. వాటిని పట్టించుకోకుండా.. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. జనం కేర్ చేయకుండా అశ్రద్ధ చేస్తోన్న క్యాన్సర్ లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం...




**పుట్టుమచ్చలు, పులిపిర్లు పెరగడం:** పుట్టు మచ్చలు అకస్మాత్తుగా ఏర్పడటం.. అవి పెరగడం లేదా పులిపిర్లు పెరిగి, వాటి నుంచి రక్తస్రావం అవ్వడం క్యాన్సర్‌కు ఓ సిగ్నల్. చిన్న, చిన్న గాయాలు కూడా మానకుండా ఉంటే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం ఉత్తమం.

**గడ్డ లేదా కణితి ఏర్పడటం:** బాడీలో ఏదో ఒక ప్లేస్‌లో గడ్డ మాదిరిగా ఏర్పడి, ఎలాంటి పెయిన్ లేకుండా అది పెరుగుతూ ఉంటే, క్యాన్సర్‌కు సంకేతమే. ఇలాంటి 80 నుండి 90 శాతం కేసులలో క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది.







**అదేపనిగా తేలికపాటి జ్వరం:** ఫీవర్ రావడం, తగ్గడం వంటివి జరుగుతుంటే నిర్లక్ష్యం వద్దు. క్యాన్సర్ కణాలు ఇతర శరీర భాగాలకు వ్యాప్తి చెందే సమయంలో జ్వరం వస్తుంది. తేలికపాటి జ్వరం రావడం, మెడిసిన్ తీసుకోగానే తగ్గడం జరుగుతుంది. అలా జ్వరం పదే, పదే రావడం క్యాన్సర్ లక్షణం. ఈ విషయంలో అలసత్వం వద్దు.




**దగ్గు:** 3 వారాలకు మించి దగ్గు తగ్గకుండా ఉంటే వైద్యుడి వద్దకు వెళ్లండి. విపరీతంగా లోపలి నుంచి దగ్గు రావడం కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఒక సిగ్నల్.



**వెయిట్ లాస్:** ఏ రీజన్ లేకుండా ఒక్కసారిగా బరువు తగ్గితే , అది క్యాన్సర్ కారణంగా కావొచ్చు. కొద్ది రోజుల్లోనే 5 లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోతే.. వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. అన్నవాహిక క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కడుపు క్యాన్సర్ వృద్ధి చెందుతున్న దశలో ఇలా జరుగుతుంది.

**అలసట:** నీరసాన్ని లైట్ తీసుకోడానికి లేదు. అలసట కూడా క్యాన్సర్ సింటమ్స్‌లో ఒకటి. విశ్రాంతి మంచిగా తీసుకున్నా.. నీరసంగానే ఉంటుంటే.. క్యాన్సర్ సంకేతంగానే భావించాలి.



# ఈ ఆకులతో 120 వ్యాధులకు చెక్

ఉసిరిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. రోజుకో యాపిల్ తినలేని వారు ఒక ఉసిరి తింటే చాలని పెద్దలు చెబుతూ ఉంటారు., అయితే కాయలు మాత్రమే.. ఉసిరి ఆకులతో కూడా శరీరానికి ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి.ఎన్నో రకాల వ్యాధుల నయం చేయడంలో ఉసిరి ఆకులు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ప్రమాదకర హెపటైటిస్ వంటి వ్యాధులకు కూకు ఉసిరాకుతో చెక్ పెట్టవచ్చు. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే.. మన గట్ హెల్త్ కూడా చాలా బాగుంటుంది. ఉసిరి ఆకులు వగరగా ఉంటాయి. కాస్త తీపి రుచి కూడా మిళితం అయినట్లు ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం మన శరీరంలో 3 రకాల దోషాలు ఉంటాయి. వాత, పిత్త, కఫ. ఈ దోషాలకు విరుగుడు ఉసిరి ఆకు అంటున్నారు ఆయుర్వేద వైద్యులు. ఉసిరి ఆకులు పప్పు వంటి వాటిల్లో వేసుకోవచ్చుట. ఇక పొడిలాగా మార్చి కూడా వినియోగించవచ్చుట. బ్లడ్ డిజార్డర్స్, ఇన్ఫ్లమేషన్, మలేరియా, యూరినరీ ట్రాక్ట్ ఇనెఫెక్షన్ వంటి 120 వ్యాధుల చికిత్సలో ఉసిరి ఆకులు ఉపయోపడతాయని చెబుతున్నారు. ఉసిరి ఆకుల పొడి తీసుకుంటే.. కడుపులో అల్సర్ వంటి సమస్యలు నయమవుతాయట. ఉసిరి బాడీలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.



## రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ప్రమాదం...

కొలెస్ట్రాల్.. పెను ప్రమాదకరంగా మారుతోంది.. ఇది ప్రమాదకర జబ్బుల బారిన పడేలా చేస్తోంది.. అధిక కొలెస్ట్రాల్ ప్రాణాంతక గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదానికి దారి తీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా.. అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా శరీరంలో కొవ్వును నియంత్రించేందుకు మంచి జీవనశైలిని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిది. కొలెస్ట్రాల్ అనేది కణ త్వచాలలో కనిపించే కొవ్వు, జిడ్డుగల స్టెరాయిడ్... ఇది రక్త సిరల్లో ఫలకం పేరుకునేలా చేసి.. రక్తం సరఫరాకు అడ్డంకిగా మారుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరిగి అధిక రక్తపోటు, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌కు మరింత కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు



## రాత్రి నిద్రపోయే ముందు ఇలా చేస్తే ఈజీగా సన్నబడతారు..!



కానీ, మనం తీసుకునే ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా కూడా సులభంగా బరువు తగ్గేందుకు అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం..

భోజనం మానేయడం, డైటింగ్ చేయడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు చాలా మంది. కానీ, మనం తీసుకునే ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా సులభంగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గాలనుకుంటే రాత్రి 7 గంటలలోపు తినడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

రాత్రి భోజనానికి, నిద్రకు మధ్య దాదాపు 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. రాత్రిపూట లేట్‌గా భోజనం చేయడం వల్ల జీర్ణం సరిగా అవదు. దీంతో జీవక్రియ ప్రభావితం అవుతుంది. దీని కారణంగా శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. కాబట్టి మీరు బరువు తగ్గాలనుకుంటే, సాయంత్రం త్వరగా తినడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు.

అలాగే, రాత్రిపూట ఎల్లప్పుడూ లైట్‌ఫుడ్ తీసుకోవటం బెటర్ అంటున్నారు. బరువు తగ్గడానికి డిన్నర్‌లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రాత్రిపూట మీరు పచ్చి కూరగాయలు, సూప్, సలాడ్, పప్పు తినవచ్చు. మీకు అర్ధరాత్రి ఆకలిగా అనిపిస్తే, కీర దోసకాయ లేదంటే యాపిల్ వంటి పండ్లను తినొచ్చు.

మనం త్వరగా నిద్రపోవడం వల్ల మెలటోనిన్ అనే హార్మోన్ మన శరీరంలో బ్రౌన్ ఫ్యాట్‌ని సృష్టించి కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రాత్రి బాగా నిద్రపోవడం వల్ల శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది, ఇది వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఊబకాయం అనేది అటు నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. బరువు తగ్గడానికి కనీసం 7 గంటల గాఢ నిద్ర అవసరం. మీకు తగినంత నిద్ర లేకపోతే, అది మీ జీవక్రియను నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గడం కష్టంగా మారుతుంది. ఇక మంచి నిద్ర కోసం రాత్రి పుకునే ముందు పసుపు పాలు తాగడం అలవాటు చేసుకోండి. పసుపు పాలు బరువు తగ్గడానికి, మంచి నిద్రకు సహాయపడుతుంది.

# మార్కెట్

## భారీగా పెరుగుతున్న బంగారం ధర.. దీపావళి నాటికి రికార్డ్ సృష్టించనుందా?

**శుక్రవారం దేశ ఫ్యూచర్స్ మార్కెట్‌లో** బంగారం ధరలు దాపు 550 తగ్గినప్పటికీ, ధన్‌తేరస్‌కు ఒక నెల ముందు బంగారం ధరలు దాదాపు 5 శాతం పెరిగాయి. దీపావళి నాటికి బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత, ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు. ఈ ఏడాది మరో రెండు ఫెడ్ సమావేశాలు జరగాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో 0.50 శాతం తగ్గింపును చూడవచ్చు. దీని ప్రభావం బంగారం ధరలపై కనిపిస్తుంది. దీపావళి నాటికి బంగారం ధర రూ.77,000 దాటే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. అయితే రూ.80 వేల వరకు వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు.మార్కెట్‌లో బంగారం ధరలు ఏ స్థాయిలో ట్రేడవుతున్నాయో కూడా తెలుసుకుందాం.

**వారంలో ఒక శాతం పెరుగుదల:**
మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గత వారంలో బంగారం ధరలు 1 శాతానికి పైగా పెరిగాయి. వారం క్రితం పది గ్రాముల బంగారం ధర రూ.74,831 ఉండగా, శుక్రవారం పది గ్రాములు రూ.75,718కి చేరింది. అంటే ఒక నెలలో బంగారం ధరలు 1.18 శాతం పెరిగింది. అంటే పది గ్రాములకు 887 రూపాయలు పెరిగాయి. కాగా ఈ వారంలో బంగారం ధరలు కూడా రూ.76 వేల స్థాయిని దాటాయి. డేటా ప్రకారం, గురువారం, బంగారం ధరలు 10 గ్రాములకు రూ.76,527 జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే శనివారం సాయంత్రం 5 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,950 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.77,400 వద్ద నమోదైంది. ఇక కిలో వెండి ధర దేశీయంగా రూ.95,000 వద్ద ఉంది.

**ధంతేరస్ కంటే ముందు పెరుగుదల**
మరోవైపు ధన్‌తేరస్ కంటే ముందే బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత నెల రోజులుగా బంగారం ధర రూ.3500కు పైగా పెరిగింది. ఆగస్టు 28న మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధర పది గ్రాములకు రూ.72,195గా ఉంది. తర్వాత బంగారం ధరలో 5 శాతం పెరుగుదల కనిపించింది. ఈ సమయంలో బంగారం ధర రూ.3,523 పెరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధర మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ధన్‌తేరస్ అక్టోబర్ చివరలో ఉంది.అయితే, శుక్రవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ముగిసినప్పుడు బంగారం ధరలో పతనం కనిపించింది.

# విమానాల్లో వైఫై ఎందుకు ఉండదు?

**సాధారణంగా విమానం** ఎక్కగానే ఫోన్ స్విచ్ఛాఫ్ చేయాలని చెబుతున్నారు. లేదా ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవాల్సి ఉంటుంది. ఇక మళ్లీ ఫ్లైట్ దిగే వారు అది ఆ మోడ్లోనే ఉండాల్సి ఉంటుంది.అందుకే కొన్ని ఇంటర్నేషనల్ విమానాల్లో ప్రత్యేకమైన శాటిలైట్ వైఫైని అందుబాటులో ఉంచుతారు. దీని సాయంతో కమ్యూనికేషన్లో ఉండేందుకు అవకాశం ఏర్పడుతుంది. అయితే మన దేశంలోని డొమెస్టిక్ విమానాల్లో మాత్రం వైఫై సదుపాయం ఉండదు. ఎందుకు ఇలా ఉంటుంది అని చాలా మంది ప్రశ్నిస్తూ ఉంటారు. ఆ విమానాల్లో ఉన్నది ఇక్కడెందుకు ఉండటం లేదని చాలా మంది ప్రయాణికులు ఆలోచిస్తుంటారు. ఇది సాధారణంగా విమానయాన సంస్థ, ప్రయాణిస్తున్న విమానం బడ్జెట్ ఆధారంగా ఈ సదుపాయం అందిస్తారని నిపుణులు చెబుతున్నారు.

**రెండు రకాలు..**
ఎయిర్‌ప్లేన్‌లలో వైఫై సర్వీస్ రెండు రకాలుగా అందిస్తారు. అవి ఎయిర్-టు-గ్రౌండ్, శాటిలైట్ వైఫై. ఎయిర్-టు-గ్రౌండ్ పద్ధతి మీ ఫోన్‌లో నేలపై ఉన్న ఇంటర్నెట్ లాంటిది. ఈ టెక్నాలజీ కింద సెల్ టవర్లు ఆకాశం వైపు వైఫై సిగ్నల్స్ పంపుతాయి. ఈ సిగ్నల్స్ విమానంలో అమర్చబడిన రిసీవర్ చేసి.. విమానంలో వైఫై సేవలను అందిస్తుంది. రెండో పద్ధతి శాటిలైట్ వైఫై. ఈ సాంకేతికతలో, విమానాలకు యాంటెన్నాను అమర్చుతారు. ఇది ఉపగ్రహం నుంచి సంకేతాలను అందుకుంటుంది. ప్రయాణికులకు ఇంటర్నెట్ సేవలను అందిస్తుంది. ఇది కొత్త సాంకేతికత. చాలా విమానయాన సంస్థలు దీనిని వేగంగా అనుసరిస్తున్నాయి. ఈ రెండు పద్ధతుల్లోనూ ప్రయాణికులు ఫ్లైట్ సమయంలో కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందుతారు. ఇది సుదీర్ఘ ప్రయాణాన్ని కూడా సౌకర్యవంతంగా చేస్తుంది.




అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు విమానంలో వైఫై సౌకర్యాలను అందిస్తాయి. భారతదేశంలో విస్తారా ఎయిర్ లైన్స్ మాత్రమే ఈ సదుపాయాన్ని కలిగి ఉంది. అంతర్జాతీయ విమానాలలో ఈ సేవ అందిస్తోంది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్లే విమానాల్లో ఈ సౌకర్యాన్ని ప్రారంభించాలని ఎయిర్ ఇండియా యోచిస్తోంది. దేశీయ విమానాల్లో వైఫై సేవలను ప్రారంభించడంపై ప్రస్తుతం ఎలాంటి సమాచారం లేదు.

విమానాల్లో వైఫై ఎందుకు ఉండదంటే.. ఇండియన్ ఎయిర్‌లైన్స్ వైఫై సేవలను ప్రారంభించకపోవడానికి ప్రధాన కారణం ఏమిటంటే, ప్రభుత్వం 2018లో దీన్ని నిషేధించింది. అదే సంవత్సరంలో తిరిగి దీనిని అనుమతించింది. అయినప్పటికీ దేశీయ విమానాల్లో వైఫై సౌకర్యం కల్పించలేదు. దీనికి ప్రధాన కారణం ఇప్పుడున్న బడ్జెట్. ఒక నివేదిక ప్రకారం, విమానంలో వైఫైని అందించడానికి మొత్తం సెటప్‌ను సిద్ధం చేయడానికి రూ. 3-4 కోట్లు పడుతుంది. విమానంలో యాంటెన్నాను అమర్చడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఇది కాకుండా, దేశీయ వినియోగదారులు కంపెనీ భరించే ఖర్చు భారాన్ని భరించడానికి సిద్ధంగా లేరు. విమానయాన సంస్థలు కూడా తమపై ఈ ఖర్చు పెట్టడానికి ఇష్టపడవు. ఎందుకంటే ఈ ఖర్చు కారణంగా తమ కస్టమర్లను కోల్పోతామని వారు భయపడుతున్నారు. విస్తారా ఎయిర్‌లైన్స్ విదేశీ రూట్లలో అందించే వైఫై 20 నిమిషాలు మాత్రమే ఉచితంగా అందిస్తుంది. దీని తర్వాత, ప్రయాణికులు ఇంటర్నెట్ కొనుగోలు చేయాలి. వైఫై ఖర్చును కస్టమర్లు భరించగలిగితే, భారతదేశంలోని దేశీయ విమానయాన సంస్థలు కూడా విమానంలో వైఫై సౌకర్యాన్ని ప్రారంభించే అవకాశం ఉంది.

## పండగకు ముందు
# సామాన్యులకు షాక్..
## భారీగా పెరిగిన వంట నూనె ధరలు

పండుగ సీజన్‌కు ముందు ఎడిబుల్ ఆయిల్ ధరలు భారీగా పెరగడం ప్రజల వంటగది బడ్జెట్‌ను మరింతగా పెంచేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత నెలలో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి.అదే సమయంలో ఆవనూనె ధరలు రిటైల్ మార్కెట్‌లో, ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్‌లలో 26 శాతం పెరిగాయి.

**ఆన్‌లైన్ స్టోర్లలో ధరలు 26 శాతం పెంపు:**
నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో కిలో ఆవనూనె రూ.139కి లభించగా, దీని ధర కిలో రూ.176కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను దేశంలో ఎక్కువగా ఎడిబుల్ ఆయిల్‌గా ఉపయోగిస్తున్నారు.ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదలను ధృవీకరిస్తున్నాయి. వినియోగదారుల వ్యవహారాల శాఖ ధరల పర్యవేక్షణ విభాగం తెలిపిన వివరాల ప్రకారం.. నెల క్రితం ఆగస్టు 25, 2024న కిలో రూ.139.19కి లభించిన ఆవాల నూనె ఇప్పుడు రూ.151.85కి అందుబాటులో ఉంది. ఆవనూనె ముంబయిలో కిలో రూ.183, ఢిల్లీలో రూ.165, కోల్‌కతాలో రూ.181, చెన్నైలో రూ.167, రాంచీలో కిలో రూ.163కి లభిస్తోంది.
ఆవనూనెతో పాటు ఇతర వంటనూనెల ధరలు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం సన్‌ఫ్లవర్ ఆయిల్ కిలో రూ.119.38 ఉండగా, ప్రస్తుతం కిలో రూ.129.88కి లభిస్తోంది. నెల క్రితం కిలో రూ.98.28కి లభించే పామాయిల్ ఇప్పుడు కిలో రూ.112.2కి లభిస్తోంది. సోయా ఆయిల్ ధరలు కూడా నెలలో కిలో రూ.117.45 నుంచి రూ.127.62కి పెరిగాయి. కూరగాయల ధర కిలో రూ.122.04 నుంచి రూ.129.04కి పెరిగింది.

**ధర ఎందుకు పెరుగుతోంది?**
ఎడిబుల్ ఆయిల్‌ల దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లనే ఎడిబుల్ ఆయిల్‌ల దిగుమతులు ఖరీదయ్యాయని తెలుస్తోంది.

# పెట్టుబడిదారులకు అలెర్ట్..

**ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ ఒకటి నుంచి కొత్త త్రైమాసికం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా పలు అంశాలపై కొత్త నిబంధలు అమల్లోకి వస్తున్నాయి. ఇప్పటి వరకూ అమలులో ఉన్న వాటికి బదులు కొత్త మార్గదర్శకాలను బ్యాంకులు అమలు చేయనున్నాయి.**

బ్యాంకులు అందించే వివిధ రకాల కార్డులతో మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే వివిధ రకాల చార్జీలు అమలువుతాయి. అక్టోబర్ ఒకటి నుంచి వాటిలో అనేక మార్పులు రానున్నాయి. ఇటీవల కేంద్ర బడ్జెట్ లో ఆమోదించిన పలు అంశాలు కూడా అమలు కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చిన మార్పులపై అందరికీ అవగాహన అవసరం. కొత్త త్రైమాసికం అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది, ఈ సందర్భంగా మీ పెట్టుబడులు తదితర వాటికి సంబంధించి కొన్ని మార్పులు జరుగుతాయి. వీటిలో సేవింగ్ ఖాతా చార్జీలు, డెబిట్ ఖాతా చార్జీలు, క్రెడిట్ కార్డు నియమాలు, చిన్న పొదుపు ఖాతాల నిబంధనలు ఉన్నాయి. వీటితో పాటు టీడీఎస్ రేట్లు, ఆధార్ కార్డు నియమాలు తదితర వాటిని సవరిం చారు. ఇవన్నీ అక్టోబర్ ఒకటి నుంచి అమల్లోకి వస్తాయి.



**మారుతున్న నియమాలు ఇవే**
ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య యోజన (ఎస్ఎస్వై) తదితర చిన్న పొదుపు ఖాతాలలో కొత్త సర్దుబాట్లు జరుగుతాయి. ఐసీఐసీఐ డెబిట్ కార్డుదారులకు కొన్నిప్రయోజ నాలు అమలవుతాయి. వారు ఖర్చు చేసినదాన్ని బట్టి ఎయిర్ పోర్టు లాంజ్ తదితర యాక్సెస్ ను పొందుతారు. ఇందుకోసం మునుపటి త్రైమాసికం (జూలై, ఆగస్టు, సెప్టెంబర్)లలో కనీసం రూ.పదివేల లావాదేవీలు జరపాలి. హెచ్ డీఎఫ్ సీ క్రెడిట్ కార్డులకు కొన్ని నిబంధనలు మారనున్నాయి. ముఖ్యంగా తన రివార్డులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. స్మార్ బై ప్లాట్ ఫాం నుంచి యాపిల్ ప్రోడక్టులపై రికార్డు పాయింట్లను రీడిమ్ చేసుకునేందుకు గతంలో ఎలాంటి నిబంధనలు లేవు. కానీ ఇప్పుడు ఒక త్రైమాసికంలో ఒక్క ప్రోడక్టుపై మాత్రమే రీడిమ్ చేసుకోవాలి.

**టీడీఎస్ రేటులో మార్పులు**
సెక్షన్ 194డీఏలోని జీవిత బీమా పాలసీలకు సంబంధించిన చెల్లింపును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు. సెక్షన్ 194జీ లోని లాటరీ టిక్కెట్ల విక్రయంపై కమిషన్ తదితర వాటిని రెండు శాతానికి తగ్గించనున్నారు.సెక్షన్ 194ఎం లోని నిర్దిష్ట వ్యక్తులు, అభిభాజ్య హిందూ కుటుంబం ద్వారా నిర్దిష్ట మొత్తాల చెల్లింపును 5 నుంచి 2 శాతానికి తగ్గించారు.సెక్షన్ 194 ఓ లోని ఇ-కామర్స్ లో పాల్గొనే ఇ-కామర్ ఆపరేటర్ ద్వారా నిర్దిష్ట మొత్తాలను చెల్లించడాన్ని 1 శాతం నుంచి 0.1 శాతానికి తగ్గించారు. స్థిరాస్థి అమ్మకంపై టీడీఎస్ సెక్షన్ 194 ఐఏ ప్రకారం రూ.50 లక్షలకు మించి స్థిరాస్తి విక్రయానికి సంబంధించిన చెల్లింపులపై తప్పనిసరి 1 శాతం టీడీఎస్ ఉండాలని చెబుతుంది. ప్రతి కొనుగోలుదారు, అమ్మకందారు ఆస్తి విలువ రూ.50 లక్షల కంటే తక్కువగా ఉంటే టీడీఎస్ ఫైల్ చేయాలా, వద్దా అనే దానిపై గతంలో సమస్య ఉండేది.

## దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 28 (నినాదం):**
పెద్దపల్లి జిల్లాలో పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయంలోని మదనపు పోచమ్మ ఆలయం చుట్టూ దాతల సహకారంతో,నిర్మిస్తున్న ప్రహరీ గోడకు శనివారం రోజున స్థానికులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ.ఇందులో భాగంగా అర్చకులు,ధర్మకర్త,మండలి చైర్మన్, సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణకు గజ మాలతో స్వాగతం పలికారు.అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ దాతలను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ మాట్లాడుతూ,ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.తమ ఇంటి కులం దైవం కూడా మల్లిఖార్జున స్వామీ వారే నని ఆయన పేర్కొన్నారు.ఓదెల నుంచి పెగడపల్లి,ఓదెల మల్లన్న ఆలయం మీదుగా రూ.16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించామని,త్వరలోనే ఉత్తర్వులు వెలుపడతాయన్నారు.ఆలయం చుట్టూ డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే విజయరమణ కోరారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, మల్లిఖార్జున స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి



**మంథని టౌన్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :**
మంథని పట్టణంలో ని శ్రీపాద కాలనీ,పట్టణ శివారులో గౌడ్స్ మరియు పద్మశాలి సామాజిక వర్గాలకు కేటాయించిన ప్లాట్లలో ఎలాంటి పట్టాలు లేకుండా భూములనుకబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిజమైన నిరుపేదలైన అర్హులైన వారికి స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బూడిద తిరుపతి, సిపిఎం డివిజన్ కార్యదర్శి బూడిద గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి పాల్గొన్నారు.

## గాయత్రిలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 28(నినాదం న్యూస్):**
పెద్దపల్లి గాయత్రి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వతంత్ర ఉద్యమంలో అనేక మందిని చైతన్య పరిచిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. విప్లవ మార్గంలో దేశానికి స్వతంత్రం



తీసుకురావాలని ఉద్యమాలు నడిపి 23 ఏళ్లకే బ్రిటిష్ వాళ్ళ చేతిలో ఉరితీయబడ్డ గొప్ప దేశభక్తుడని కొనియాడారు.ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరి బాధ్యతగా సామాజిక సేవ చేయాలని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. ఏ. సమద్ సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు భగత్ సింగ్ చిత్ర పటాన్ని బోర్డుపై గీశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందరఅ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 28(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మ దిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి తంగెడ రాజేశ్వర్ రావు, క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, ఒల్లె తిరుపతి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, కోదాటి రమణారావు, ఎర్రోళ్ల శ్రీకాంత్ ముంజ రాజేంద్ర ప్రసాద్, వేల్పుల రమేష్,పూదరి హరీష్ పటేల్, వినయ్, గాదాసి సతీష్,హరీష్, అంజి పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయసమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**మంథని టౌన్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్) :**
పెద్దపెల్లి జిల్లా ఎన్టిపిసి లోని లక్ష్మి నరసింహ గార్డెన్ లో ఆదివారం నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు నూకల శంకర్ ,మాల మహానాడు సంఘం నాయకులు పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా శనివారం మంథనిలో జరిగిన సమావేశంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారుమాట్లాడుతూమాలలందరూ విచ్చిన్నమయ్యారనే అపోహలలో ఉన్న కొన్ని వర్గాల పెద్దలు ఉన్నారని, వారికి కనువిప్పు కలిగించాలనీ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల బద్దం డేనియల్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం.వంశి,ఎమ్మెల్యేగడ్డంవివేక్, కె.ఆర్ నాగరాజు, మల్లెపల్లి లక్ష్మయ్య, గోపీనాథ్,రవీందర్, డిగంబర్ కాంబ్లి,మామిడి నారాయణ,ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాల జాతి బిడ్డలందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# ప్రజల రక్షణ కోసమే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్

### బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్

**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
గ్రామాలలో ప్రజల రక్షణ కోసమే పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ తెలిపారు.రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.బెల్లంపల్లి రూరల్ సిఐ ఆధ్వర్యంలో నెన్నెల మండలంలోని శ్రావనపల్లి గ్రామంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఎవరైనా సరే గంజాయి సేవించవద్దని,రవాణా చేయవద్దని,పండించవద్దని హెచ్చరించారు.యువత గంజాయి బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుని కుటుంబాలను



రోడ్డు పాలు చేయవద్దని సూచించారు.ఎవరైనా గంజాయి అమ్మినా,పండించినా,సేవించినా సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా పోలీస్ డాగ్ ద్వారా గంజాయి సేవించేవారు,రవాణా చేసేవారు అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.అదేవిధంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను పరిశీలించి జరిమాణాలు విధించారు.20లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసారు.అంతేకాకుండా150లీటర్ల గుడుంబా వాష్ ను ధ్వంసం చేశారు.అదేవిధంగా సైబర్ క్రైం,డయల్100,షీ టీం,గుడుంబా తయారీ వలన కలిగే నష్టాలపై,మోటార్ వెహికల్ చట్టం గురించి,మంత్ర తంత్రాలు,మూఢనమ్మకాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ప్రసాద్,రమేష్,మహేందర్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ కరపత్రం ఆవిష్కరణ

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
సెప్టెంబర్ 30న జరిగే జిల్లా కలెక్టరేట్ కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని శనివారం సుల్తానా బాద్ రైస్ మిల్లు కార్మికులతో కలిసి సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కనీస వేతనం నెలకు 26 వేల రూపా యలు ఇవ్వాలని కోరారు. అలాగే చట్టబద్ధమైన సౌకర్యాలు పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని ,ఇన్సూరెన్స్ కల్పించాలని,8 గంటల పని విధా నం అమలు చేయాలని,వారాంతపు సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో సెప్టెంబర్ 30న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ప్రాంతంలో ఉ న్నటువంటి రైస్ మిల్లు ఆపరేటర్స్,గుమస్తాలు, లారీ డ్రైవర్స్,హమాలీలు,మహిళా కూలీలు అం దరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల ని కోరా రు.ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీ యూ ఆధ్వర్యంలో నెలరోజులుగా ప్రచార క్యాం పెయిన్ నిర్వహిస్తున్నామని,దీనికి ముగింపు గా సెప్టెంబర్ 30న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాల్లో కా ర్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయా లని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో రై స్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యద ర్శి నౌన్ల బ్రహ్మచారి,గుమస్తాల యూనియన్ అ ధ్యక్షులు



మాతంగి రాజమల్లు,నాయకులు,పు రం హరికిషన్ రావు,వేగోళం శంకర్,లారీ డ్రైవ ర్స్ యూనియన్ అధ్యక్షులు.పోగుల తిరుపతి, జ నరల్ సెక్రెటరీ.జంగా తిరుపతి,పూసాల సంప త్,స్వామి,కిరణ్, ఆసం పల్లి తిరుపతి, ఓదెలు, భరత్,శీను,రాజ్ కుమార్,మహేందర్,సుధాకర్ రావు. శ్రీనివాస్,మల్లేష్ మంజూర్ బేగ్,ఇబ్రాహీం ,అంజయ్య,రమేష్,మల్లేష్, ప్రసాద్, ఉపేందర్,ప్ర శాంత్,శ్రీధర్,సంపత్,సారయ్య తదితరులు పా ల్గొన్నారు.

# లడ్డు పవిత్రతను దెబ్బతీసిన వారిని శిక్షించాలి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 28(నినాదం న్యూస్):**
తిరుమల లడ్డు పవిత్రతను దెబ్బతీసిన వారిని శిక్షించాలి అని సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఒక్క రోజు ధర్మ దీక్ష చేప ట్టారు.తిరుమలలో స్వామివారి లడ్డూ తయరీ లోకల్తీ నెయ్యి వాడటం పట్ల ఆయన ఒక్కరోజు ధర్మ దీక్ష ను నిర్వహించాడు.అప్పటి ప్రభుత్వ పాలనకు నిరసనగా సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి దేవాలయంలో హిందూ ఐఖ్యవేధిక ఆద్వర్యంలో శనివారం ఒ క్కరోజు ధర్మదీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సం దర్భంగా పలువురు మాట్లాడుతూ,సాక్షాత్తు కలి యుగ దైవమైన తిరుమల వెంకటేశ్వరస్వామి ల డ్డును అపవిత్రము చేసిన వారిని శిక్షించాలని డి మాండ్ చేశారు.హిందువులలో ఐక్యత పెరిగితే దేవాలయాల్లో మోసాలు జరగవని,తిరుమల ల డ్డు అపవిత్రంపై రాష్ట్రంలోనే మొట్టమొదటి సా రిగా సా మాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ధర్మదీక్ష కార్యక్రమం చేపట్టడం సంతోషకరమ న్నారు.తిరుమల లడ్డు ను అపవిత్రం చేసినవా రు ఎంతటి వారైన దోషులను తక్షణమే కఠినం గా శిక్షించాలని,ఇలాంటివి పునారావృతం కా కుండా చూడాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరారు. ధర్మదీక్షలో



శ్రావణ్ శర్మ, రమేష్ శర్మ, శంకరశర్మ, అల్లం భాగ్యలక్ష్మి,సత్యనారాయణ,ముత్యాల రాధా,రవీందర్,హిందూ సంఘాల నాయకులు కూకట్ల నాగ రాజు,గోశాల అధక్షులు బండారి సూ ర్య, గుండ రవీందర్,గాలపల్లి కుమార్,రా చూరి ప్రవీణ్,ఎనగందుల సతీష్,సందీప్,శివ రా త్రి ప్రసాద్,గోలి శ్రీనివాస్,ఆగండ్ల శంకర్,శెట్టి శ్రీని వాస్,జనార్ధన్, ఆరెపల్లి సర్వేశ్,సిరిపురం రమే ష్,ఆడెపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 28(నినాదం):**
మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ సర్వేక్షన్ 2024 స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లను శాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, చైర్ పర్సన్ మాట్లాడుతూ పెద్దపెల్లి పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు విధుల పట్ల అవసరమైన బూట్లు చేతి గ్లౌజులు మరియు ఆ ప్రాన్స్ రాత్రిపూట విధులు నిర్వర్తించే వారికి టార్చిలైట్లు ఇచ్చామనితెలిపారు . అలాగే అందజేసిన వస్తువులను విధుల సమయంలో ధరించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల వైద్య పరీక్షల కోసం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించామన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం శ్రద్ధ వహిస్తుందన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని పరిశు




భ్రంగా ఉంచడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తున్న కార్మికులను సన్మానించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్,టిపిఎస్ వినయ్, జూనియర్ అసిస్టెంట్లు ఆరేపల్లి సురేందర్ దేవానంది రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు పాల్గొన్నారు.

# కుక్కకాటును నిర్లక్ష్యం చేయొద్దు

**పెద్దపల్లి, సెప్టెంబర్28(నినాదం న్యూస్):** కుక్కకాటును తేలికగా తీసుకోకూడదని అది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖాధికారి శంకర్ అన్నారు. 18వ అంతర్జాతీయ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించకుని శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిరంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, కుక్కకాటు వేయగానే ముందుగా గాయాన్ని చల్లటి నీటితో శుభ్రంగా కడగాలని, అనంతరం వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రేబీస్ వ్యాధి నుండి సులభంగా బయటపడవచ్చునని తెలిపారు.పెంపుడు కుక్కలకు విధిగా యాంటీరేబీస్ టీకాలు వేయించాలని యజమానులను కోరారు. రెబీస్ వ్యాది నివారణకు బ్రేకింగ్ ది రెబీస్ బౌండరీస్ అనే నినాధంతో అవగాహన కార్యక్రమాలు, వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంత ప్రజలు నక్కలు, తోడేళ్ళు, అడవి కుక్కలు, గబ్బిలాలకు దూరంగా ఉండాలని తెలిపారు. వీధి కుక్కల సంతానవృద్ధి నిరోధించడానికి జంతు సంరక్షణ సంఘాల సహకారంతో కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. . అంతకుముందు



ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటిరేబీస్ టీకాలు ఉచితంగా వేశారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు వేణుగోపాలరావు, పశువైద్యులు కుమార్, రవి, పశువైద్య సహాయకులు వేముల సంపత్ కుమార్, స్రవంతి, సిబ్బంది ఖాలిద్, స్వామి, పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ ):**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ మండలం బూరుగూడా గ్రామంలో శుక్రవారం రోజున దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థి పై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. సాయంత్రం పూట బడి విడిచిన అనంతరం, ఇంటికి పోతున్న విద్యార్థినినీ కిడ్నాప్ చేసి,ఓ రూమ్ లో బంధించి, దారుణంగా అత్యాచారానికి ఒడిగట్టాడు.అత్యాచారం జరిగిన విషయాన్నీ ఆ బాలిక తల్లితండ్రులకు తెలపడం తో వారు ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసులు నిందితున్ని అదుపులో తీసుకొని, బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జైనూరు అత్యాచార ఘటన మరువకముందే, ఈ సంఘటన జరగడంతో, బూరుగుడా గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు శనివారం రోజున జాతీయ రహదారి 363 పై ధర్నా చేశారు. దాదాపు రెండు గంటలపాటు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించడంలో వందలాది వాహనాలు నిలిచిపోయినాయి. ధర్నా చేస్తున్న గ్రామస్తులను విద్యార్థినిలకు సీఐ సతీష్, నిందితుని కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో ధర్నా నిలిపివేశారు.

## హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హెూమం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన కారణంగా బెల్లంపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం హెూమం చేశారు.ఈ సందర్భంగా హిందు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతు హిందువుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా లడ్డూను అపవిత్రం చేయడమేమిటని,సనాతన ధర్మం అంటే ఎందుకు మీకు ఇంత కుట్ర అని ప్రశ్నించారు.హిందూ ధర్మం జోలికి వస్తే సహించేది లేదని,తమ ఆచారాల మీద,దేవుళ్ళ ప్రసాదాలపై,ఆలయాల మీద దాడులు జరిగితే మాట్లాడితే మత పిచ్చి అంటున్నారని అన్నారుసనాతన ధర్మం అనేది మతం కాదు తమ జీవన విధానమని,తమ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణంలోని వి హెచ్ పి,బజరంగ్ దళ్,సేవాదళ్,హిందు ఉత్సవ సమితి,హిందు సంఘాల సభ్యులు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ రెస్టులు చేయడాన్ని నిరసిస్తూ శనివారం కుమురం భీం జిల్లా కాగజ్నగర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు... ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వసాకె సాయికుమార్ చాపిలె సాయిక్రిష్ణ లు మాట్లాడుతూ...రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టులు చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యారంగంలో మాత్రం సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని అన్నారు.నేటికి రాష్ట్ర వ్యాప్తంగా 8,000 కోట్లకు పైగా రూపాయలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్స్ ఉన్నాయని వాటిని విడుదల చేయకుండా ప్రభుత్వంజాప్యం చేస్తుందన్నారు.నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచనలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వంత పాడుతూ రాష్ట్రంలో ఎన్ఈపి ని అమలు చేయాలని చూస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నికరంగా పోరాటం చేస్తుందని అన్నారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,వెంటనే అరెస్టు చేసి ఎస్ఎఫ్ఐ సంఘ నాయకుల పైన పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అధికారులు, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మిడె భీమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిరికొండ నితీష్, సుంకరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు...

## జీవో నెంబర్ 25ను రద్దు చేయాలి

### -ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కొమురం భీమ్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్

**కాగజ్ నగర్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 25 ను వెంటనే రద్దు చేయాలని కొమరం భీం జిల్లా జాక్టుకో చైర్మన్ మరియు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేశారు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 ను శాస్త్రీయంగా లేదని 11 నుంచి 60 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరి ఉపాధ్యాయులు బోధించడం అనేది పరోక్షంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమే అవుతుంది అన్నారు వెంటనే జీవో నెంబర్ 25 రద్దుచేసి తరగతి ఒక టీచర్ను నియమించాలని ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ తక్షణమే నిర్ణయం తీసుకోవాలన్నారు లేని పక్షంలో %ఝఙళీ% ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థపై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు

## ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సమావేశం



**కరీంనగర్, సెప్టెంబర్ 28(నినాదం న్యూస్ )** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని మానకొండూర్ నియోజకవర్గ ప్రజా భవన్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై అన్ని మండలాల ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎంపీవో లతో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగ దగ్గర్లో ఉంది గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాధ్యతలు తీసుకొని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలంలో పారిశు ద్యం లైటింగ్ ఏర్పాట్లు చేయాలని గ్రామంలో కూడా వీధులన్నీ క్లీన్ చేసి వీధి దీపాలు కూడా ఏర్పాట్లు చేయాలని ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## రహదారుల అంచనాలు తయారు చేయాలి



**జగిత్యాల, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** రోడ్డు భవనాల శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులతో వారి కార్యాలయాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు చోట్ల రహదారులు,చెరువు మత్తడులు, చెరువు కట్టలు,వంతెనలు, దెబ్బతినగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నూతన జీవోను అనుసరించి వరదలు, వర్షాలతో దెబ్బతిన్న రహదారుల అంచనాలు రూపొందించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సంబంధిత శాఖల ఈఈలు, డిఈలు, ఏఈ లు,అధికారులు,పాల్గొన్నారు.

# విద్యార్థినులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి





- **కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **బాలికల చదువు పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**
- **భూపతిపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్**

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయంలో చదివే విద్యార్థినులు రాబోయే ఎస్ఎస్‌సి,ఇంటర్ పరీక్షలలోమెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు.పాఠశాల అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రీతి పల్లెపాటి,ఎగ్జిక్యూటివ్ డై రెక్టర్ రఘు వంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్,తెలంగాణఇంపాక్ట్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్టు మేనేజర్ మెర్సీ మేరి ఆధ్వర్యంలో కేజీబీవీలో నూతనంగా నిర్మించిన రూ.7 లక్షల విలువైన 10 అదనపు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాలికలు చదువులో రాణించాలని కలెక్టర్ అన్నారు.బాలికలకు అవసరమైన ఇతర సదుపాయాలకల్పనకు కూడాచర్యలు తీసుకుంటామని,రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని మెరుగైన ప్రదర్శనకనబడుచాలని అన్నారు. ప్రతి విద్యార్థిని పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రతి ఒక్కరూ మంచిమార్కులతో పాస్కావాలని కలెక్టర్ఉపాధ్యాయులకుసూచించారు నల్ల ఫౌండే షన్ చైర్మన్ నల్ల మనోహర్రెడ్డి మాట్లాడుతూ, పాఠ శాల అడాప్షన్ కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల సౌకర్యా ర్థం 10 ఆదనపు టాయిలెట్లను నెల న్నర క్రితం ప్రారంభించి పూర్తిచేశామని అన్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే బాలికలు అందుబాటులో ఉన్నసౌకర్యాలు వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,తల్లి దండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ ప్రీతి పల్లెపాటి, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్,ప్రాజెక్టు మేనేజర్ మెర్సిమేరీ, నిర్మాన్ ఆ ర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత,స్పెష ల్ ఆఫీసర్ స్వప్న,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులవాగు ప్రాజెక్ట్ పరిశీలించిన కలెక్టర్







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పాత రుద్రారం ఊర చెరువు విస్తరణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఊర చెరువు నుండి బొగ్గులవాగు ప్రాజెక్ట్ కు అనుసంధానం చేస్తూ నీటిని తరలించేందుకు ఇరిగేషన్, అటవీ, రెవెన్యూ అధికారులతో కలిసి బొగ్గుల వాగు ప్రాజెక్ట్ ను పరిశీలించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా బొగ్గులవాగు ప్రాజెక్ట్ నీటిని నింపేందుకు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి రుద్రారం ఊర చెరువుకు, ఊర చెరువు నుండి బొగ్గుల వాగు ప్రాజెక్ట్ కు నీటిని తరలించేందుకు కాలువలు, ఎత్తిపోతల అవసరతపై అధికారులు సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందించాలని ఆదేశించారు. బొగ్గులవాగు ప్రాజెక్టు పూర్తిగా వర్షాధారిత ప్రాజెక్టు అని, అలాకాకుండా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నదిజలాల ను బొగ్గులవాగు ప్రాజెక్ట్ కు తరలించడం ద్వారా బొగ్గుల వాగు ప్రాజెక్టు కింద అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. అనంతరం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల ఘనిని పరిశీలించి తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ నుండి గణపురం మండలం చెల్పూరు కేటిపిపికి బొగ్గును తరలించడానికి ఏర్పాటు చేయబోయే కన్వేయర్ బెల్ట్ గురించి జెన్కో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఉపరితల గని నుండి చెల్పూర్ కేటిపిపికి ప్రస్తుతం 68 కిలోమీటర్ల దూరం ఉంటుందని కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయడం వల్ల 17.2 కిలోమీటర్ల దూరం మాత్రమే వస్తుందని రవనాబారం తగ్గుతుందని తెలిపారు. అంతకుముందు తాడిచర్ల ఎస్సికాలనీ ఆర్అండ్ఆర్ స్థలాన్ని పరిశీలించారు. తదపరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పి.ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. జూనియర్ కళాశాలలో ఫ్లోర్ మొత్తం దెబ్బతిన్నదని మరమ్మతులు నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందించాలని పీఆర్ ఇంజినీరింగ్ అదికారులకు సూచించారు. అసంపూర్తిగా నున్న కిచెన్ షెడ్ పూర్తి చేయుటకు అలాగే కళాశాల ప్రారంభం నుండి లోపలి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, సీఈ సిద్దయ్య, తహశీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన సురేష్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 30 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానికులతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సదుపాయాలు, అభివృద్ధి పనులు చేస్తాను అని అన్నారు. కార్పొరేటర్, ఎమ్మెల్యే, ఏమైల్సీల సహకారంతో భవానినగర్ గ్రౌండ్‌లో సుమారు 20లక్షలతో ఓపెన్ జిమ్, కిడ్స్‌ప్లే ఇక్విప్మెంట్స్, సూరారం కాలనీ గ్రౌండ్ లో సుమారు 15 లక్షలతో కిడ్స్ ప్లే ఏరియా ఐటమ్స్ ఏర్పాటు కొరకు నిదులు సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మంజూరు చేయించారు అని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, విజయ్,శివాగౌడ్,వెంకట్ రెడ్డి, రాజు గౌడ్ కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

## సంపాదనే కాదు సాయం చేసే గొప్ప మనసుండాలి

**సొంత డబ్బులతో పెన్షన్ అందజేసిన మాజీ సర్పంచ్, అనిత సురేందర్ గౌడ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 28 ( నినాదం న్యూస్):** సంపాదనే కాదు సహాయం చేసే గొప్ప మనసు ఉండాలని, వితంతువులు, అవివాహితులు నిరస్త్రాహితులైన 25 మంది మహిళలకు తన సొంత డబ్బులతో ఫించన్ అందించిన మనసున్న మహారాజు పర్వేద మాజీ సర్పంచ్,అనిత సురేందర్ గౌడ్ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం,శంకర్ పల్లి మండలం పరిధిలోని పర్వేద గ్రామంలో 2 సంవత్సరాలుగా 25 మంది వితంతువులకు పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వితంతువుల కష్టాలను చూసి చలించిన గ్రామ మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్, పెన్షన్ బాధితులకు ఒక్కొక్కరికి ప్రతి నెల 1 వ తేదీన రూ. 2000 చొప్పున తన సొంత డబ్బులతో ఫించన్ అందజేస్తున్నారు.వారు మాట్లాడుతూ సంపాదనే కాదు సహాయం చేసే మంచి అలవాటు కూడా అందరూ అలవర్చుకోవాలన్నారు. ఫించన్ లబ్దిదారులకు ఇబ్బంది కలగకుం డా వెంటనే ఫించన్ అందజేలని సంబంధిత అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.



# అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ

**సందడి చేసిన భారతీయ సినీ తారలు**







ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా– చిరంజీవి ఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా – ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ – సమంత గోల్డెన్ లెగసీ అవార్డు – బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) – జైలర్‌కు దక్కాయి.











సినిమా నినాదం

## దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా



ఎన్టీఆర్– జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.

'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్ కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తొలిరోజు మంచి వసూళ్లు అందుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు రూ.77 కోట్లు రాబట్టినట్లు టాక్.



## అమరన్... రెబెకా పాత్రలో సాయిపల్లవి

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్'. ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు.'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కిం చాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ట్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.

## తొలిరోజే దేవర కలెక్షన్లు హిట్టు




ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి తారక రామరావు హీరోగా వచ్చిన చిత్రం దేవర. సోలో హీరోగా ఎన్టీఆర్ నుంచి ఆరేళ్ల తర్వాత వచ్చిన సినిమా.. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన నాలుగో సినిమా.. ఎన్టీఆర్–కొరటాల కాంబినేషన్‌లో వచ్చిన రెండో సినిమా.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమైన సినిమా.. ఓవర్సీస్‌లో ప్రీసేల్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా.. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. ప్రభాస్ ఆదిపురుష్ పేరిటా ఉన్న (రూ.140 కోట్ల) రికార్డును బద్దలు కొట్టింది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది హైయెస్ట్ కలెక్షన్లు అని చెప్పుకోవచ్చు. ఇక రానున్న రెండు రోజులు వీకేండ్‌తో పాటు దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. డే1 అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాలలో చూసుకుంటే దేవర ఐదో స్థానంలో ఉంది. రూ. 223 కోట్లతో ఆర్ఆర్ఆర్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి (రూ.217 కోట్లు) మూడో స్థానంలో కల్కి (రూ.180 కోట్లు) నాలుగో స్థానంలో సలార్ (రూ.178 కోట్లు) ఉన్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741